# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 5-5-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:211 పేజీలు:6 వెల: రూ.1/-


## తెలంగాణలో రికార్డ్ స్థాయిలో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు

### –10 జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్

### –రానున్న మరో మూడు రోజులు రాష్ట్రంలో తీవ్ర వడాల్పులు

హైదరాబాద్, మే 4:తెలంగాణలో రికార్డ్ స్థాయిలో దంచి కొడుతున్నాయి. రాష్ట్రంలోని మెజార్టీ జిల్లాల్లో అత్యధికంగా 43 నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. రానున్న మరో మూడు రోజులు రాష్ట్రంలో తీవ్ర వడాల్పులు ఉండనున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎండల తీవ్రత కూడా పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఈక్రమంలో 10 జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల్, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుందని చెప్పింది. మూడు, నాలుగు రోజులపాటు ప్రజలు అప్రమతంగా ఉండాలని.. అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ సూచించింది.

### చురక

పార్టీలు ఓట్ల కొరకు
పరస్పరం నిందలు
ఎవరిని పెట్టగలవు
ఎన్నికల్లో బొందలు.

ప్రచారాల్లో ఎందుకింత
ఫేక్ లీకు టోకు సొదా
ప్రజలేమి తెలుసుకొనని
పసిపిల్లలు కాదు కదా



–వేల్పుల
నారాయణ

# ముక్కు నేలకేసి రాసేందుకు సిద్ధంగా ఉండు.. కేసీఆర్ కు రేవంత్ రెడ్డి సవాల్




### –ఆగస్ట్ 15లోగా రుణమాఫీ చేస్తాం
### –తెలంగాణకు మామ అల్లుళ్ల పీడ విరగడ ఖాయం
### –బీజేపీ, బీఆర్ఎస్ లు రెండూ ఒక్కటే
### –ఒకరేమో చిల్లి గవ్వ ఇవ్వరు..
### –మరొకరేమే ఏడు లక్షల అప్పుతో టోకరా
### –ఈ ఫైనల్ ఎన్నికల్లో గుజరాత్ టీమ్ ను చిత్తు చేస్తాం..

కొత్తగూడెం, మే 4: రైతు భరోసా అందిస్తే ముక్కు నేలకు రాస్తావా? అని కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. పోరాటాల చరిత్ర ఖమ్మం ఎప్పుడూ ముందు వుంటుందన్నారు. 1969 తెలంగాణ ఉద్యమం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభం అయిందన్నారు. 2014, 18, 23 మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించారన్నారు. కేసీఆర్ ని దుర్మార్గుడని ముందే గుర్తించిన జిల్లా ఖమ్మం అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు రఘురామిరెడ్డి, బలరాం నాయక్‌లకు మద్దతుగా కొత్తగూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. నయవంచన, నక్కజిత్తుల, కాలకూట విషము అయిన కేసీఆర్ ను ముందే పసిగట్టినది ఖమ్మం జిల్లా అన్నారు. ఖమ్మం జిల్లా మిగిలిన జిల్లాలకు ఆదర్శం అన్నారు. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తాను ఎక్కువగా జోక్యం చేసుకోనని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి కార్యకర్త ఒక్క ముఖ్యమంత్రిగా వుంటారని, వాళ్ళే ప్రచారానికి నాయకత్వం వహిస్తారని తెలిపారు. దేశ రాజకీయాలకు ఖమ్మం జిల్లా దిక్సూచి అన్నారు.

ఖమ్మం స్థానం నుంచి నామా గెలిస్తే సంకీర్ణంలో కేంద్ర మంత్రి అవుతారని కేసీఆర్ అంటున్నారని.. కేంద్రంలోని ఏ సంకీర్ణ ప్రభుత్వంలో కేసీఆర్ చేరతారని రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ బీజేపీలో చేరతారని తాము మొదటి నుంచి చెబుతున్నామన్నారు. కేంద్రంలో బీజేపీ చేసిన అన్ని చట్టాలకూ బీఆర్ఎస్ మద్దతు ఇచ్చింది. కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్రలు చేస్తున్నాయన్నారు. ఢిల్లీలో తెలంగాణను తాకట్టు పెట్టింది కేసీఆరేనని అన్నారు. కారు కార్ఖానాకు పోయిందని, ఇక బయటకు వచ్చే సమస్య లేదన్నారు.తెలంగాణకు అన్యాయం, ద్రోహం చేసింది బీజేపీ అన్నారు. తెలంగాణ ఏర్పాటును మోదీ అవమానించారన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి గట్టి వ్యక్తి కాబట్టి కేసీఆర్ ఎన్ని అప్పులు చేసినా రైతు బంధు, జీతాలు ఇస్తున్నారన్నారు. మే 9న అమర వీరుల సాక్షి వద్ద అప్పులపై చర్చ పెడుదాం రమ్మంటూ కేసీఆర్ కు రేవంత్ ఆహ్వానం పలికారు..కాగా, కేసీఆర్ ను నమ్మి మోసపోవద్దు అంటూ బీఆర్ఎస్ ఎంపీ, ఖమ్మం అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు సూచించారు.. ఆ కుటుంబాన్ని నమ్మవద్దంటూ హితవు పలికారు..

ఇదిలా ఉంటే సెమీ ఫైనల్ లో బీఆర్ఎస్ నీ ఓడించామని, మే 13 ఫైనల్స్ లో గుజరాత్ టీంను ఓడించాలన్నారు. మీ రక్తాన్ని చెమటగా మార్చి కాంగ్రెస్ ను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. ఆగస్ట్ 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేసి సిద్ధిపేటలో హరీష్ కు బుద్ధి చెప్తామన్నారు. హరీష్ రావు పారిపోదామని ప్లాన్ వేస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ దింపుడు కళ్లెం ఆశ మాత్రమే అని, ఆ ఆశతో ఉపయోగం కూడా లేదన్నారు.

నమ్మించి మోసం చేయడంలో కేసీఆర్‌ను మించిన వారు లేరన్నారు. డిసెంబర్ 3న వచ్చినవి సెమీఫైనల్ ఫలితాలు మాత్రమే అని.. ఈ నెల 13న జరిగే ఫైనల్స్‌లో తమదే విజయం అని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గుజరాత్‌ను ఓడిద్దాం.. తెలంగాణను గెలిపించుకుందామని సీఎం రేవంత్ ప్రజలకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని.. అత్యధిక మెజార్టీతో గెలిచే స్థానంగా ఖమ్మం నిలుస్తోందని కాంక్షించారు.పదేళ్ల పాటు తెలంగాణకు ద్రోహం చేసింది బీజేపీయే అన్నారు. తెలంగాణకు గాడిదగుడ్డు ఇచ్చిన బీజేపీని కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. రూ. 7లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కేసీఆర్ తమకు అప్పగించారని, ఆయనకూ ఈ ఎన్నికల ఆఖరివంటూ పేర్కొన్నారు. ఖమ్మంలో రఘురామిరెడ్డి, మహబూబాబాద్‌లో బలరాం నాయక్ గెలవాలన్నారు.

# బీజేపీకి ఓటేస్తే.. బానిస బతుకులే.. మంత్రి కొండా సురేఖ




మెదక్, మే 4:లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తే అందరివి బానిస బతుకులు అవుతాయని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఒక్కసారి ఆలోచన చేసి ఓటు వేయాలని ఆమె సూచించారు. సీపీఎం బలపరిచిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం సీపీఎం విస్తృత స్థాయి సమావేశం సంగారెడ్డిలోని పీఎస్ఆర్ గార్డెన్ లో జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ప్రైవేటీకరణను పెంచి పోషిస్తున్న ప్రధాని మోదీకి పేదల కష్టాలు, సంక్షేమం, చదువులు, వైద్యం కనిపించవని దుయ్యబట్టారు. కేవలం ఆదానీ, అంబానీలకు ఏం కావాలో? చూస్తారని విమర్శించారు.

స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలోనే అనేక పరిశ్రమలను నెలకొల్పడం జరిగిందని, వేలాది మందికి ఉపాధి దక్కిందని గుర్తు చేశారు. స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ హయాంలోనే ఐటీ రంగానికి బీజం పడిందని, మహిళా రిజర్వేషన్ల బిల్లు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. 25 ఏళ్లు వెనుకబాటుకు గురైన మెదక్ ప్రాంతం అభివృద్ధి కాంగ్రెస్ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న బీసీ యువనేత నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మతోన్మాద శక్తులను ఎదిరించాలి?సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు..

దేశంలో మతోన్మాద రాజకీయ శక్తులను ఎదిరించాల్సిన సమయం ఆసన్నమైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు పిలుపునిచ్చారు. ఆ దిశగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఈ పార్లమెంటు ఎన్నికలలో బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. ఇప్పటికే దేశంలోని పలు సంస్థల ప్రైవేటీకరణకు ప్రోత్సహించిన మోడీ రైతాంగంపై కూడా కన్నేసారని విమర్శించారు. రైతుల పంటలకు మద్దతు ధర, రైతన్న చట్టాలను అమలు చేయకుండా నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ దేశంలో బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే కార్మిక చట్టాలు ఖతమవుతాయన్నారు. ఈ దేశంలో సామాజిక న్యాయానికి కాంగ్రెస్ బీసీల కుల గణనకు ముందుకు రావడానికి సీపీఎం స్వాగతిస్తోందని పేర్కొన్నారు. దేశ ప్రధాని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, ఎలక్షన్ కమిషన్ కూడా మౌన పాత్ర వహిస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రజాస్వామిక అవినీతి పరిపాలన బీఆర్ఎస్ కొనసాగిందని చెప్పారు. అందుకే బీఆర్ఎస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడారని స్పష్టం చేశారు. మెదక్ పార్లమెంట్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రజా సంఘాలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు.

టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తా.. ఎంపీ అభ్యర్థి నీలం మధు

తనను ఎంపీగా గెలిపిస్తే, ఎల్లవేళలా నియోజకవర్గానికి అందుబాటులో ఉంటానని ఎంపీ అభ్యర్థి నీలం మధు తెలిపారు. అలాగే టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిర ప్రాతినిధ్యం వహించినటువంటి మెదక్ పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు, సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి, మెదక్ జిల్లా కార్యదర్శి మల్లేశం, సీఐటీయూ రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, సీపీఎం జిల్లా నాయకులు మల్లేశం, రాజయ్య, వాజిద్ అలీ, మాణిక్యం, మూడు జిల్లాల సీపీఎం నాయకులు, సీఐటీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం సీపీఎం నేతలు మంత్రి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధును శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# రాహుల్ గాంధీ బహిరంగ సభను జయప్రదం చేయండి .. మంత్రి సీతక్క



నిర్మల్, మే 4 : మరో 9 రోజుల్లో జరగనున్న లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కష్టపడి రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పెట్టుకొని సమిష్టి కృషితో అదిలాబాద్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క నేతలకు పిలుపునిచ్చారు. నిర్మల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి సీతక్క పార్టీ ఇంచార్జ్ శ్రావణ్ రెడ్డి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావులతో కలిసి మంత్రి మాట్లాడారు. రేపు నిర్మల్ పట్టణంలోని క్రషర్ గ్రౌండ్ వద్ద ఉదయం 11 గంటలకు జరగనున్న రాహుల్ గాంధీ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి జయ ప్రదం చేయాలని ప్రజలను కోరారు. పార్టీ అభ్యున్నతి కోసం ఇరువురు నేతలు మనస్పర్ధలు పక్కనపెట్టి 9 రోజుల్లో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఇరువురు కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే దేశం అధోగతి అవుతుందని, రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను ఇంటింట వివరించి ఓట్లు అడగాలని సూచించారు. రేపు నిర్మల్ లో జరగ నున్న రాహుల్ గాంధీ సభను జయ ప్రదం చేసేందుకు నిర్మల్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో జనాలను తరలించాలని పిలుపునిచ్చారు.

### నేటి కందం– నేటికీ అందం

నవ్వినచో భోగమనుచు
నవ్వనిచో రోగమనుచు నవభావనతో
నవ్వుల దినోత్సవంబున
నవ్వులు పూయించవలయు నభసము నంటన్
(మే 5 ప్రపంచ నవ్వుల దినోత్సవం )



–రాధశ్రీ
సెల్:9494481210

## లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పరిశీలనకు 23 దేశాల ఎన్నికల నిర్వహణ సంస్థల బృందం

న్యూఢిల్లీ మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): దేశంలో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు 23 దేశాల ఎన్నికల నిర్వహణ సంస్థల (ఈఎంబీలు) నుంచి 75 మంది అధికారుల బృందం భారత్‌ను సందర్శించనున్నట్లు భారత ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. భారత్ సందర్శించే ప్రతినిధులు భూటాన్, మంగోలియా, ఆస్ట్రేలియా, మడగాస్కర్, ఫిజీ, కిర్గిజ్ రిపబ్లిక్, రష్యా, మోల్డోవా, ట్యునీషియా, సీషెల్స్, కంబోడియా, నేపాల్, ఫిలిప్పీన్స్, శ్రీలంక, జింబాబ్వే, బంగాదేశ్, కజకిస్తాన్, జార్జియా, చిలీ, ఉజ్బెకిస్తాన్, మాల్దీవులు, పాపువా న్యూగినియా , నమీబియా వంటి దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎలక్టోరల్ సిస్టమ్స్ (ఎఈఇఖా) సభ్యులు, భూటాన్, ఇజ్రాయెల్ నుండి మీడియా బృందాలు కూడా పాల్గొంటాయి.మహారాష్ట్ర, గోవా, గుజరాత్, కర్నాటక, మధ్యప్రదేశ్ , ఉత్తరప్రదేశ్ వంటి ఆరు రాష్ట్రాలను ఈ విదేశీ ప్రతినిధులు చిన్న సమూహాలుగా ఏర్పడి సందర్శిస్తారు, వివిధ నియోజకవర్గాల్లో ఎన్నికలు , సంబంధిత సంసిద్ధతను పరిశీలిస్తారు.

## నగరంలోని పలుచోట్ల ఎస్ వోటీ పోలీసులు తనిఖీలు

### – రూ. 23 కోట్ల విలువైన బంగారం, వెండి వస్తువులు స్వాదీనం

హైదరాబాద్ మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్); నగరంలోని పలుచోట్ల ఎస్ వోటీ పోలీసులు శనివారం తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా రూ. 23 కోట్ల విలువైన బంగారం, వెండి వస్తువులను పట్టుకున్నారు. రెండు వాహనాల నుంచి 34.74 కిలోల బంగారం, 43.6 కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ పోలీసులు బంగారం, వెండిని ఆర్ జీఐ పిఎస్ కు తరలించారు. పట్టుబడిన ఆభరణాలపై ఆదాయపన్ను శాఖ అధికారులు విచారణ చేస్తున్నారు.

# అవినీతి పరులందర్ని జైల్లో వేస్తాం

### – ఇందులో రాజీ పడేది లేదన్న ప్రధాని

న్యూఢిల్లీ, మే 4:అవినీతిపరుల్ని ఎన్డీఏ సర్కారు బట్టబయలు చేసిందని, రాబోయే అయిదేళ్లలో అవినీతిపరులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. జార్ఖండ్‌లోని గుమ్లాలోని సిసాయిలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్,ఇండియా బ్లాక్ పార్టీలు అవినీతిపరులకు మద్దతుగా ర్యాలీలు తీస్తున్నట్లు ఆరోపించారు. జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ సీఎం జైల్లో ఉన్నాడని, అవినీతిని అంతం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే అయిదేళ్లలో అలాంటి వారిపై లీగల్ చర్యలు తీసుకుంటామని మోదీ అన్నారు.



ఇండియా కూటమి నేతలు వీకల్లోతు అవినీతిలో మునిగిపోయారని, అవినీతిపరులకు మద్దుతగా వాళ్లు ఢిల్లీ, రాంచీల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నారని, వాళ్ల నిజ స్వభావాన్ని వాళ్లే బయటపెట్టుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. గిరిజన జిల్లాలు వెనుకబడి పోవటానికి కాంగ్రెస్ పార్టీయే కారణమన్నారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలో ఆహార ధాన్యాలను కేవలం గోడౌన్లకే పరిమితం చేసినట్లు ఆరోపించారు. దీని వల్ల గిరిజన పిల్లలు ఆకలి బాధతో చనిపోయినట్లు చెప్పారు. పేదలకు ఉచిత రేషన్ ఇచ్చే స్కీమ్‌ను ఎవరూ అడ్డుకోలేరని ప్రధాని మోదీ అన్నారు.

పేదల ప్రజలకు ఇంటర్నెట్ అందే సౌకర్యాన్ని ఎన్డీఏ సర్కారు కల్పించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటర్నెట్ కేవలం ధనికులకు మాత్రమే అందుబాటులో ఉండేదన్నారు. ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ మావోయిస్టు సమస్యపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన రోహిత్ వేముల తల్లి.. న్యాయం చేయాలి వినతి



హైదరాబాద్, మే 4:తెలంగాణ పోలీసులు రోహిత్ వేముల ఎస్సీ కాదని.. ఫేక్ సర్టిఫికెట్ కారణంతోనే ఆత్మహత్య చేసుకొని ఉంటాడని ఈ కేసును క్లోజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయమై రోహిత్ వేముల తల్లి రాధిక వేముల ఇవాళ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని, సమగ్ర విచారణ జరిపించాలని సీఎంకు వినతి పత్రం ఇచ్చారు.

కాగా ఈ కేసును రీఓపెన్ చేశామని.. కేసు పునర్విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీంతో ఈ కేసును రీ ఓపెన్ చేసినందుకు రాధిక వేముల సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మతం పేరుతో రాజకీయం చేసేవాళ్లను నమ్మొద్దు: కేటీఆర్




సిరిసిల్ల, మే 4: బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేత కార్మికులకు ఉపాధి ఉండేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖఖీ) అన్నారు. ఇప్పుడు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ వల్ల తెలంగాణకు ఒక్క రూపాయి కూడా లాభం జరుగలేదని విమర్శించారు. పార్టీ నేతలు తుల ఉమ, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కలిసి సిరిసిల్ల పట్టణంలో కేటీఆర్ ఎన్నికల ప్రచారం చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. సిరిసిల్లలో బీజేపీ ఏం అభివృద్ధి చేసిందే చెప్పాలన్నారు. మతం పేరుతో రాజకీయం చేసేవాళ్లను నమ్మొద్దని, వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇంతకు ముందు బ్రిడ్జి కింద నీళ్లు ఉండేవని, కాంగ్రెస్ వచ్చింది నీళ్లు లేకుండా పోయాయని విమర్శించారు. కాళేశ్వరం, మిడ్‌మానేరు ప్రాజెక్టులను కట్టించింది కేసీఆరేనని గుర్తుచేశారు.

అంతకు ముందు పట్టనంలోని రైతుబజార్‌లో ప్రచారం నిర్వహించారు. రైతులు, వ్యాపారులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తాము కూర్చుని కూరగాయలు అమ్ముకునేలా షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని రైతులు కోరారని చెప్పారు. దీంతో 24 గంటల్లోపు వారికి తాత్కాలిక వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుందని, కేసీఆర్ ప్రభుత్వం పోయిన తర్వాత తమ వాగుల్లో నీళ్లు పోయాయని, ఓ నెల పింఛన్ కూడా రాలేదని ఆవుదర వ్యక్తంచేశారని తెలిపారు. మళ్లీ కేసీఆర్ వస్తేనే పేదలకు బాగుంటుందని అంతా అన్నారని చెప్పారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారని, రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇంకా సరిగా రాలేదన్నారని తెలిపారు. వారి స్పందన చూస్తుంటే కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ మంచి మెజార్టీతో గెలుస్తారని నమ్మకముందని చెప్పారు.

## సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న విభేదాలు..! జీహెచ్ఎంసీ మేయర్ ఆగ్రహం

హైదరాబాద్, మే 4: సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు భగ్గుమన్నాయి. ఫ్లెక్సీలలో ఫొటోలకు సంబంధించి ప్రోటోకాల్ వివాదం చెలరేగింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి ఫొటో లేకుండా దానం నాగేందర్ వర్గీయులు ఫ్లెక్సీలు విడుదల చేయడంతో ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఫొటోలు లేకుండా ఎలా ఫ్లెక్సీలు వేస్తారు? మేం ఏమైనా ఇతర పార్టీలో ఉన్నామా అంటూ విజయలక్ష్మి మండిపడ్డారు. గొడవ అనంతరం మేసేజులు డిలీట్ చేయగా.. మేయర్, డిప్యూటీ మేయర్ ఫొటోలు జత చేసి మరో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు దానం అనుచరులు.

## స్క్రాప్ దుకాణంలో పేలిన సిలిండర్.. భారీగా చెలరేగిన మంటలు

హైదరాబాద్, మే 4:కూకట్‌పల్లి సాయిబాబా నగర్‌లోని స్క్రాప్ దుకాణంలో శనివారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దుకాణంలో అనుమతి లేకుండా చిన్న సిలిండర్లను నిల్వ చేయడంతో అందులో ఉన్న ఓ సిలిండర్ పేలి స్క్రాప్ గోదాం దగ్ధమైంది.మంటలను గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది.


ఆహ్వానం

అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ హైదరాబాద్
తెలంగాణ శాఖ మరియు
అశోక్‌నగర్ కల్చరల్ & వెల్ఫేర్ అసోసియేషన్
"శ్రీ క్రోధి ఉగాది కవితా కదంబం"
గ్రంథావిష్కరణోత్సవం

తేది : 5-5-2024, ఆదివారం సా|| 6.00 గం||లకు
వేదిక : అశోక్ నగర్ సంస్కృతి కేంద్రం, అశోక్‌నగర్, హైదరాబాద్-500020.

సభా కార్యక్రమం

ముఖ్య అతిథి : ఆచార్య టి. గౌరీశంకర్
పూర్వ రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
సభాధ్యక్షులు : ఆచార్య కడారి సత్యమూర్తి
అధ్యక్షులు – ఎబిబిఎస్ఎస్
గ్రంథావిష్కరణ : శ్రీ బైసా దేవదాస్
సంపాదకులు, నేటినిజం
గౌరవ అతిథులు : శ్రీ పడమటి బాల్‌రెడ్డి, గ్రంథ ప్రచురణ కర్త
శ్రీ బి. రామ్మూర్తి, అధ్యక్షులు – ఎసిడబ్ల్యుఎ
స్వాగతం : శ్రీమతి గోళ్లమూడి పద్మావతి
అధ్యక్షులు, మహిళా విభాగం ఎబిబిఎస్ఎస్
కార్యక్రమ నిర్వహణ: శ్రీ తంగిరాల చక్రవర్తి, సెక్రటరీ, ఎబిబిఎస్ఎస్

కవి సమ్మేళనం

అందరూ ఆహ్వానితులే

శ్రీ బి. సూర్య ప్రకాశ్
సెక్రటరీ–ఎసిడబ్ల్యుఎ

శ్రీ తంగిరాల చక్రవర్తి
సెక్రటరీ–ఎబిబిఎస్ఎస్

# అంతర్జాతీయ సూర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం న్యూఢిల్లీలో 'రన్ ఫర్ సన్' మారథాన్



న్యూఢిల్లీ, మే 4:పచ్చని మరియు ఆరోగ్యకరమైన గ్రహాన్ని పెంపొందించడంలో సౌర శక్తి యొక్క ముఖ్యమైన ప్రయోజనాలను వార్షిక రిమైండర్‌గా, ఈ రోజు, 3 మే, 2024న అంతర్జాతీయ సూర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం గ్లోబల్ కమ్యూనిటీలో చేరింది. ఈ రోజున, మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (ఓఔఖీఇ), భారత ప్రభుత్వం, న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 'రన్ ఫర్ సన్' మారథాన్‌ను నిర్వహించింది. 'రన్ ఫర్ సన్' మారథాన్, 3 కిమీ మరియు 5 కిమీ రేసులను కలిగి ఉంది, వాతావరణ మార్పులను తగ్గించడంలో మరియు అందరికీ పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తును ప్రోత్సహించడంలో సౌరశక్తి యొక్క కీలక పాత్ర గురించి అవగాహన కల్పించడానికి రూపొందించబడింది.

మారథాన్ సౌర శక్తి మరియు పర్యావరణ సుస్థిరతకు దేశం యొక్క దృఢమైన నిబద్ధతను వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా, కొత్త ఉ పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ భూపిందర్ ఌ. భల్లా మాట్లాడుతూ: "సుస్థిర ఇంధన పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో మా అంకితభావాన్ని ఈ కార్యక్రమం నొక్కి చెబుతుంది మరియు పర్యావరణ సారథ్యం వైపు మన ప్రయాణంలో సౌరశక్తి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. మారథాన్ శారీరక దృఢత్వం మరియు శ్రేయస్సును ప్రోత్సహించడానికి ప్రభుత్వ దృష్టితో సంపూర్ణంగా సమలేఖనం చేయబడింది, దీనిలో పునరుత్పాదక శక్తి కోసం పోరాడుతూ చురుకైన జీవనశైలిని స్వీకరించమని మేము పౌరులను ప్రోత్సహించాము. ఈ ఈవెంట్‌ను అద్భుతంగా విజయవంతం చేసిన ఉత్సాహం మరియు మద్దతుతో పాల్గొనే వారందరికీ మేము మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

ఈ వేగాన్ని పెంచడానికి మరియు వార్షిక సంప్రదాయంగా దీన్ని స్థాపించడానికి మేము ఎదురుచూస్తున్నాము.''

సౌర శక్తి యొక్క ప్రాముఖ్యతపై పౌరులకు అవగాహన కల్పించడానికి ఆరు నగరాల్లో సోలార్ స్టాప్‌లు

అంతర్జాతీయ సూర్య దినోత్సవ వేడుకల యొక్క మరొక ముఖ్యాంశం సోలార్ స్టాప్స్ - సౌర శక్తి యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే విభిన్న అంశాల శ్రేణిని ప్రగల్భాలు చేసే కియోస్క్‌లు. ఢిల్లీ NCR, బెంగళూరు, వడోదర, గౌహతి, వారణాసి మరియు చెన్నై వంటి ఆరు భారతీయ నగరాల్లోని ప్రముఖ మాల్స్‌లో 12 ఆకర్షణీయమైన ఇన్‌స్టాలేషన్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. కేంద్ర బిందువులుగా పనిచేస్తూ, సోలార్ స్టాప్‌లు సౌరశక్తికి సంబంధించిన వినూత్నమైన మరియు పర్యావరణ అనుకూల అంశాలను హైలైట్ చేస్తాయి, హాజరైన వారిని డిస్‌ప్లేలను నేర్చుకోవడానికి మరియు పాల్గొనడానికి ఆహ్వానిస్తాయి.

ఈ సందర్భంగా, అంతర్జాతీయ సూర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాత్మక వ్యక్తీకరణల ద్వారా సౌరశక్తిని జరుపుకోవడానికి ఒక ఆకర్షణీయమైన మరియు విద్యాపరమైన మార్గంగా ఉండే సోలార్ట్, ఆల్-ఇండియా ఇంట్రా-స్కూల్ సోలార్ ఆర్ట్ పోటీని కూడా మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ పోటీ భారతదేశంలోని పాఠశాల విద్యార్థులలో సృజనాత్మకతను ప్రేరేపించడానికి మరియు సౌరశక్తిపై అవగాహనను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంది. విజేతలు, పాఠశాలలచే నిర్ణయించబడినట్లుగా, కొత్త ఉ పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ నుండి ప్రశంసా ధృవపత్రాలను అందుకుంటారు.

# టీడీపీ వల్లే పెన్షన్ కష్టాలు : బొత్స

విజయనగరం, మే 4: విజయనగరం చీపురుపల్లిలో నిన్న జరిగిన స్వర్ణాంధ్ర సాకార సభలో టీడీపీ నేత బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు. బాలకృష్ణ ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ని కష్టపడి చదువుతున్నాడని విమర్శించారు. బాలకృష్ణ నువ్వు చెప్పింది కరెక్టేనా.. నీ చేసిన ఆరోపణలపై చర్చకు నేను సిద్ధంగా ఉన్నాను.. నువ్వు సిద్ధమా అని బాలకృష్ణకు బొత్స నారాయణ సవాల్ విసిరారు.

రాష్ట్రంలో ఉన్న విద్యావ్యవస్థ దేశంలో ఎక్కడా లేదని.. టోఫెల్, ఇంగ్లీషు మీడియం వంటి విధానాలతో కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి పేదవాడికి విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఏపీ విద్యా విధానాన్ని ప్రధానమంత్రి అకడమిక్ అడ్వైజర్ కమిటీ ప్రశంసించిందని పేర్కొన్నారు. ఈ విద్యా సంస్కరణలు ఎన్టీఆర్ హయాంలో, చంద్రబాబు కాలంలో వచ్చాయా.. అతను ప్రశ్నించారు.

టీడీపీ దుర్మార్గులు వేసిన పిటిషన్ వల్లనే వృద్ధులు, వికలాంగులకు ఫించన్ ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెలలో 33 మంది వృద్ధులు చనిపోయారని, ఫించన్ దారుల ఉసురు ఖచ్చితంగా కొడుతుందన్నారు. దుర్మార్గుల దుర్బుద్ధి వల్ల ఫించన్ దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని మండిపడ్డారు.

భూమి యజమానులకు కట్టుదిట్టమైన భద్రత కల్పించడానికి ల్యాండ్ టైట్లింగ్ చట్టం ఏర్పాటు చేశామని అన్నారు. భూసేకరణ చట్టం కోర్టులో ఉందని, కోర్టు తీర్పు తర్వాతే దాని అమలుపై ఆలోచిస్తామని చెప్పారు. రిజిస్ట్రేషన్ చేస్తే జిరాక్స్ కాపీలు ఇస్తామని టీడీపీ నేతలు భయపెడుతున్నారు. నెరపూరితమైన ఆలోచనలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. ఎన్నికల తర్వాత ఇలాంటి దుష్ప్రచారం చేసేవారిపై కేసులు పెడతామని హెచ్చరించారు.

# నా సినిమాలు ఆపుకో .. నీకు భయపడేదే లేదు

## -జగన్‌కు తేల్చి చెప్పిన పవన్ కల్యాణ్

-గుడివాడ వారాహి యాత్రలో పవన్ కల్యాణ్
-జగన్ కు ఓటేస్తే ఆస్తులు గోవిందా
-గుడివాడ బూతుల నేతను ఓడించాల్సిందే
-బూతులు,దాడులు చేసే వారిపై పన్నువేస్తే
-ఎపి ఆర్థిక పరిస్థితి మెరగవుతుంది.

అమరావతి, మే 4:జగన్.. నువ్వంటే నాకు భయంలేదు.. దమ్ముంటే నా సినిమాలు ఆపితే ఆపుకో అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. గుడివాడలో నేడు జరిగిన వారాహి విజయభేరి సభ మాట్లాడుతూ.. జగన్ పై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. జగన్ ఇచ్చిన మాటల్లో ఏ ఒక్కటి నిలబెట్టుకోలేదని.. వైసీపీకి ఓటు వేస్తే మీ ఆస్తులు గాల్లో దీపమే అని ఆయన అన్నారు.

కబ్జా రాయళ్లను ఓడించాల్సిందే..

'ఎవరైనా చెరువులు తవ్విస్తారు.. కానీ వీళ్లు కబ్జా చేశారు.

బూతులు తిట్టేవాళ్లను, గోతులు తవ్వేవాళ్లను సాగనంపాలి. రాజకీయ నేతల బూతులు, దాడులకు పన్ను వేస్తే నిధులకు కొరతే ఉండదు. ఇంట్లో ఉన్నవాళ్లను కూడా వ్యక్తిగతంగా దూషిస్తున్నారు.

జగన్ ప్రభుత్వం.. దాడులు, దోపిడీలు, బూతులు తప్ప చేసిందేమీ లేదు. జగన్ ను చూసి, వైకాపా నాయకులను చూసి భయపడాలా?.. జగన్ అంటే నాకు భయం లేదు. నా సినిమాలు ఆపితే ఆపుకో. మన నేలను విడిచి ఎక్కడికి పారిపోతాం.. మీ గుండెల్లో ధైర్యం నింపడానికే నేనొచ్చా. మాటిస్తే ప్రాణాలు పోవాలిగానీ.. వెనక్కి తీసుకోకూడదు' అని పవన్ కల్యాణ్ అన్నారు.

**వర్శిటి పేరు ఎందుకు మార్చాలి..**

ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరును మార్చాల్సిన అవసరమేమొచ్చిందంటూ జగన్ పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే తనకు ముఖ్యమని, స్వేచ్ఛ పోయినరోజు ఎన్ని వేల రూ. కోట్లున్నా నిష్ప్రయోజనమే అని ఆయన అన్నారు. చంద్రబాబు బలమైన నాయకుడని , జైలులో ఉన్నా కూడా ఆయన ఏ మాత్రం తొణకలేదన్నారు.

అలాంటి వ్యక్తికి అండగా ఉండాలని ఆనాడే నిర్ణయించుకున్నానని పవన్ చెప్పారు. 30 కేసులుండి.. ఐదేళ్ల నుంచి జగన్ బెయిల్ పై బయట తిరుగుతున్నారని ఆక్షేపించారు.. కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. తాము అధికారంలోకి వచ్చినంక మేనిఫెస్టోలోని ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు.

# కూటమి గెలుపు.. మోడీ మూడోసారి ప్రధాని.. ఎంపీ లక్ష్మణ్

అమరావతి, మే 4:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ-టీడీపీ-జనసేన కూటమిదే విజయమని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన ఈ సందర్భంగా మాటాడుతూ నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే.. రిజర్వేషన్లు రద్దు చేస్తారని ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా కాంగ్రెస్ పార్టీ, ప్రాంతీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు.రాహుల్ గాంధీ నుంచి రేవంత్ రెడ్డి వరకు మోడీ చేస్తున్న అభివృద్ధి గురించి మాట్లాడకుండా.. ప్రజల్లో చీలిక తీసుకువచ్చే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇక, ఈ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఓటమి ఖాయం.. మోడీకి సరితూగే నాయకుడు విపక్షాల్లో ఒకరు కూడా లేరన్నారు. అవినీతి పార్టీలు, కుల పార్టీలు, కుటుంబ పార్టీలు ఎన్ని రకాలుగా దుష్ప్రచారం చేసినా.. నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని అవుతారని స్పష్టం చేశారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అవినీతి పార్టీల పాలనతో విసిగిపోయిన ప్రజలు.. మార్పు కోరుకుంటున్నారని తెలిపారు.. బీసీలను బానిసలుగా చేసి వైఎస్ జగన్ పాలన ఏ రకంగా జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ సారి ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ -టీడీపీ-జనసేన కూటమి గెలుపు ఖాయం అనే నమ్మకాన్ని డాక్టర్ కె.లక్ష్మణ్ వ్యక్తం చేశారు.

# పశ్చిమకు నేనే ముఠామేస్త్రిని..సుజనా



అమరావతి, మే 4: పశ్చిమ నియోజకవర్గంలోని ముఠా కార్మికులకు వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని తెలుగుదేశం జనసేన పార్టీలు బలపరిచిన పశ్చిమ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి దుయ్యబట్టారు. తనను గెలిపిస్తే ముఠా కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి అండగా ఉంటానని సుజనా చౌదరి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాళేశ్వం రావు మార్కెట్ వద్ద గల వస్త్రలతను సుజనా సందర్శించారు.

కార్మికులతో మమేకమై వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ముఠా కార్మికులు కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఠా కార్మికుల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం విస్మరించిందని, విశ్రాంతి భవనం, మరుగుదొడ్లు లేకపోవడం సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. ముఠా కార్మికుల కోసం విశ్రాంతి భవనాన్ని మరుగుదొడ్లను నిర్మించే బాధ్యత తాను తీసుకుంటానని సుజనా హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని, ముఠా కార్మికుల సంక్షేమాన్ని వెల్లంపల్లి తుంగలో తొక్కి అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచారని సుజనా మండిపడ్డారు. అసంఘటిత రంగ కార్మికుల కోసం ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాల మీద అవగాహన కల్పించి అమలు చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్మికుల పిల్లల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా ఐరన్ యార్డ్ కృష్ణవేణి మార్కెట్ ప్రాంతాలను సందర్శించి కార్మికుల కష్టాలను తెలుసుకున్నానన్నారు.

ముఠా కార్మికులందరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. విద్య వైద్యం మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తానని వివరించారు. పశ్చిమ నియోజకవర్గానికి ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అనుసంధానం చేసి కార్మికుల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తానని కార్మికులందరూ అండగా నిలబడి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సుజనాను గెలిపించుకుంటే, పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, అందరం అండగా నిలబడాల్సిన సమయం వచ్చిందని భారీ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తాడి శకుంతల, బీజేపీ సీనియర్ నాయకులు పైలా సోమి నాయుడు, టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, ఓబీసీ జనరల్ సెక్రటరీ కిలారి శ్రీనివాస్, బేవర శ్రీను పిల్ల కృష్ణ ప్రసాద్, భారీ సంఖ్యలో ముఠా కార్మికులు హాజరయ్యారు.

# ముంబాయి ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో12.74 కిలోల బంగారం పట్టివేత

ముంబై మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దేశ ఆర్థిక రాజధాని ముంబయి ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో శనివారం బంగారం పట్టుబడింది. అధికారులు నిర్వహించిన తనిఖీల్లో రూ. 8.37 కోట్ల విలువైన 12.74 కిలోల బంగారం గుర్తించారు. బంగారం తరలిస్తున్న ఐదుగురి నిందితులను కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కస్టమ్స్ అధికారులు బంగారాన్ని వివిధ రూపాల్లోకి మార్చి తరలిస్తున్నారు.

# పట్టాదారు పుస్తకంపై జగన్ ఫోటో ఎందుకు. : చంద్రబాబు

అమరావతి, మే 4:ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజల భూములను అప్పనంగా స్వాధీనం చేసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కుట్ర పన్నారని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ప్రకాశం జిల్లా దర్శి ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. పట్టాదారు పుస్తకాలపై జగన్ ఫోటో ఉండడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ వాటి ప్రతిని చంద్రబాబు చింపేశారు.

నవరత్నాల పేరిట అనేక మోసాలకు, అక్రమాలకు పాల్పడుతున్నారని జగన్‌పై మండిపడ్డారు. ప్రజల భూములను జగన్ దగ్గర పెట్టుకోవడం అంటే జగన్ చేతికి ఉరితాడును అప్పగించినట్లేనని విమర్శించారు. టీడీపీ పాలనలో అభివృద్ధి , సంక్షేమాన్ని రెండు కళ్లలా భావించి పనిచేశామని గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్లో 19 శాతం సంక్షేమానికి ఖర్చు చేస్తే జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత 10 శాతం మాత్రమే ఖర్చు చేశారని ఆరోపించారు.

వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్ అవినాష్ రెడ్డిని జగన్ వెనకేసుకొస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వం ఇసుక మాఫియా, జె బ్రాండ్ మద్యం, భూ మాఫియా, మైనింగ్ మాఫియా, హత్యా రాజకీయాలు, ప్రజల ఆస్తుల కబ్జా, ఎర్రచందనం, గంజాయి,దాడులు , శవరాజకీయాలతో నాటకం ఆడుతుందని విమర్శించారు.

# లోక్‌సభ బరిలో థర్డ్ జెండర్- దక్షిణ ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ




న్యూఢిల్లీ, మే 4:తొలి థర్డ్ జెండర్ వ్యక్తి లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేశాడు. 26 ఏళ్ల రాజన్ సింగ్ దక్షిణ ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ కోసం శుక్రవారం నామినేషన్ వేశాడు. ధోతీ, టోపీ, ఆభరణాలు ధరించిన అతడు ఒంటరిగా వచ్చి సాకేత్‌లోని దక్షిణ ఢిల్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించాడు. చేతిలో లక్ష నగదు, 200 గ్రాముల బంగారం, బ్యాంకు ఖాతాలో రూ.10,000 కుపైగా డబ్బు కలిపి సుమారు రూ.15.10 లక్షల చరాస్తులున్నట్లు అఫిడవిట్‌లో ప్రకటించాడు. అయితే ఎలాంటి స్థిరాస్తులు లేవని పేర్కొన్నాడు.

కాగా, 2010లో బీహార్ నుంచి వలస వచ్చి ఢిల్లీలోని సంగమ్ విహార్ ప్రాంతంలో నివసిస్తున్నట్లు రాజన్ సింగ్ తెలిపాడు.

థర్డ్ జెండర్ వ్యక్తులకు ప్రత్యేక సౌకర్యాలు లేకపోవడం, సామాజిక అంగీకారం, హక్కుల కోసం వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలతో పాటు అధికారుల దృష్టిని ఆకర్షించేందుకు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పాడు.

సుదీర్ఘ ప్రక్రియ వల్ల థర్డ్ జెండర్‌గా ధృవీకరణ ప్రతాలు పొందేందుకు మూడేళ్లకుపైగా పట్టిందని అన్నాడు. మరోవైపు థర్డ్ జెండర్ వ్యక్తుల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, సర్వీస్ ప్రొవైడర్ల వద్ద ప్రత్యేక వాష్‌రూమ్‌లు, క్యూలైన్లు వంటి ప్రాథమిక అవసరాలను ప్రభుత్వం కల్పించాలని రాజన్ సింగ్ కోరాడు. విద్యా, ఉద్యోగాల్లో ఒక శాతం రిజర్వేషన్లు కల్పించడంతోపాటు జాతీయ ట్రాన్స్ జెండర్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాడు. ఎన్నికల్లో గెలిస్తే థర్డ్ జండర్ వ్యక్తులకు సంబంధించిన ప్రాథమిక అవసరాలు తీరుస్తానని, వారి సమస్యలను పరిష్కరిస్తానన్నాడు.

# కరెంటు లేక మోటార్లు కాలిపోతున్నాయి- ఎంపీ అభ్యర్థి వినోద్



హైదరాబాద్, మే 4:కరెంటు సరిగా లేక రైతుల మోటార్లు కాలిపోతున్నాయని ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్, పార్టీ నాయకులతో కలిసి వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. రైతుబంధు ఎప్పుడు ఇవ్వాలో కూడా రేవంత్ రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు. కరీంనగర్‌కు బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఏం చేశారో చెప్పాలన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం కొట్లాడానని గుర్తుచేశారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు రైల్వే లైన్‌కోసం నిధులు తీసుకొచ్చానని తెలిపారు. కేబుల్ బ్రిడ్జి నిర్మించి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దామన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ అపూర్వ స్పందన వస్తున్నదని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు.చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కరెంటు ఎందుకు పోలేదు.. ఇప్పుడు ఎందుకు పోతున్నదని ప్రశ్నించారు. ఇండ్లలో మళ్లీ ఇన్వర్టర్లు కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసం చేస్తున్నదని విమర్శించారు.

కరీంనగర్‌కు ఉన్నత విద్యా సంస్థలు తేవాలనేది తన లక్ష్యమని పట్టణానికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తీసుకొస్తానని, సింగపూర్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటామని చెప్పారు. ఇప్పటికే విద్యాసంస్థకు అవసరమైన 150 ఎకరాల భూమిని కూడా గుర్తించామన్నారు. ఇన్నాళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్‌లోకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ ప్రజలు అభివృద్ధి కోరుకుంటారో.. విధ్వంసం కోరుకుంటారో ఒక్కసారి ఆలోచించాలన్నారు. పనిచేసే నాయకులకే ప్రజలు ఓటు వేయాలని కోరారు. అవకాశవాద రాజకీయాలు చేస్తున్న నాయకులకు ప్రజలు బుద్ధిచెప్పాలని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాబోయే రోజుల్లో కాలమే వారికి బుద్ధి చెబుతుందన్నారు.

# రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం.. కాంగ్రెస్ ఓటమి ఖాయం : హరీశ్‌రావు

హైదరాబాద్, మే 4:రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తుందని, రివర్స్ గేర్‌లో పోతున్న కాంగ్రెస్ నుంచి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమన్నారు హరీశ్‌రావు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ బస్సుయాత్రకు ప్రజల్లో ఆదరణ లభిస్తోంది. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే బీఆర్ఎస్‌కే ఎక్కువ సీట్లు వస్తాయి. రాష్ట్రం దివాలా తీసిందనే ముఖ్యమంత్రే చెబితే పెట్టుబడులు వస్తాయా.. రేవంత్ మాటల వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గింది. కేసీఆర్ హయాంలో నీళ్లు , కరెంట్ పుష్కలంగా ఉండంతో ఇతర రాష్ట్రాల నుంచి పెట్టుబడులు వచ్చాయి. ఇప్పుడా పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీకి పాలించడం చేతకాక రాష్ట్రాన్నివెనక్కి తీసుకెళ్తున్నారు. గత ప్రభుత్వంపై బురదచల్లుతూ రాష్ట్రం పరువు తీస్తున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు.

రేవంత్ బీజేపీలో చేరుతారని ధర్మపురి అర్వింద్, మహేశ్వర్ రెడ్డి అంటున్నారు. దీన్ని రేవంత్ ఎందుకు ఖండించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కవిత అరెస్ట్ కాలేదు కనుక బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటని అబద్ధాలు చెప్పి మైనారిటీ ఓట్లు సంపాదించుకున్నారు. ఇప్పుడు కవిత అరెస్టయ్యారు, కుమ్మక్కైతే ఎందుకు అరెస్ట్ అవుతారు. రేవంత్ మైనారిటీలను మోసం చేస్తున్నారు. కేబినెట్‌లో మైనారిటీని తీసుకోలేదు. రంజాన్ తోఫా నిలిపేశారు. ఇమామ్ వేతనాలు రావడం లేదు. రేవంత్ మోదీని బడే భాయ్ అంటూ ఆశీర్వాదాలు కోరుతున్నారు. బీఆర్ఎస్ అన్ని వర్గాల పార్టీ. మైనారిటీలకు అన్యాయం జరిగితే పోరాడుతుంది. హిందూ ముస్లింలను రెండు కళ్ల మాదిరి చూసే పార్టీ బీఆర్ఎస్. బీఆర్ఎస్‌ను ఆదరించాలని ముస్లింలను, క్రైస్తవులను ఇతర మైనారిటీలను కోరుతున్నా. కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా గుడిసె ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల, మే 4(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన శ్రీ గుడిసె ప్రభాకర్ ని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ సందర్భంగా గుడిసె ప్రభాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర అధినేతలకు, యూత్ కాంగ్రెస్ జాతీయ ఇంచార్జ్ కృష్ణ అలువారి, జతీయ అధ్యక్షులు బీవీ శ్రీనివాస్, రాష్ట్ర ఇన్చార్జ్ లు సురభి ద్వివేది, కలిద్ అహ్మద్, రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ మాజీద్ ఖాన్ లకు, ముఖ్యంగా వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్ (వీంకు)కి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సంఘ స్వామిలకు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ నయం.. రేవంత్ రెడ్డిపై మోత్కుపల్లి నర్సింహులు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, మే 4: సీఎం రేవంత్ రెడ్డి తీరుపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు మండిపడ్డారు

. రేవంత్ రెడ్డి మాదిగలకు అన్యాయం చేస్తున్నారని.. ఆయన మాదిగల వ్యతిరేకి అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని.. దీంతో క్రమంగా మాదిగలకు ఆ పార్టీ దూరం అవుతుందని తెలిపారు.

రాష్ట్రంలో రేవంత్.. రెడ్డిల రాజ్యం తెస్తున్నారని మోత్కుపల్లి నర్సింహులు మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలకు కాంగ్రెస్ ఒక్క సీటు కూడా ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. 80 లక్షల మంది మాదిగలు ఓటు వేయకుండానే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందా అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ నయం అని అభిప్రాయపడ్డారు. మాదిగలకు టికెట్ ఇవ్వకపోవడంపై ధర్నా చౌక్ వద్ద దీక్ష చేస్తానని ప్రకటించారు. మందకృష్ణ మాదిగతో కలిసి దీక్ష చేస్తానని తెలిపారు.

# “ ప్రకృతిని కాపాడుకోవడం ఎలా” ట్రస్మా పోటీ పోస్టర్ ఆవిష్కరణ




హైదరాబాద్ మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); జూన్ 5 ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల స్థాయి విద్యార్థులకు “భూమిని- ప్రకృతిని కాపాడుకోవడం ఎలా? ” అన్న అంశంపై పెయింటింగ్, ఎస్సేరైటింగ్ విభాగాల్లో గ్లోబల్ ఆన్లైన్ కాంటెస్ట్ జరుగుతోంది. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ సంస్థ తెలంగాణ గుర్తింపు స్కూల్స్ సంఘం (ట్రస్మా ) సహకారంతో జరుగుతున్న ఈ పోటీ పోస్టర్ ట్రస్మా అధ్యక్షులు సాదుల మధుసూదన్, ట్రస్మా అడ్వైజర్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎన్విరాన్మెంట్..కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య తదితరులు బాగ్ లింగంపల్లి లోని కౌన్సిల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాదుల మధుసూదన్ మాట్లాడుతూ....ప్రకృతి వనరులు నిరంతరం దోపిడికి గురవడం, మానవ ఉదాసీనత కారణంగా కాలుష్యాలు పోగుపడుతూ పర్యావరణం మనుగడ కోల్పోతోందన్నారు. దీంతో భావితరాల పరిస్థితి ఇబ్బందిగా మారనుందన్నారు. ఈనేపథ్యంలో కౌన్సిల్ నిర్వహిస్తున్న పోటీ వల్ల సమాజంలో ప్రకృతి పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. రంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు 25వ తేదీ లోపు తమ పూర్తి చేసిన పోటీ ప్రతులు పంపాలి. విజేతలను రెండు విభాగాలుగా విభజించి క్యాష్ ప్రైజ్ తోపాటు గ్రీన్ అవార్డు -2 ప్రదానం జరుగుతుంది . పోటీలో పాల్గొనే ప్రతి విద్యార్థికి పార్టీసిపెషన్ సర్టిఫికెట్ పంపడం జరుగుతుంది. పోటీకి విద్యార్థుల కుటుంబ సభ్యుల సహకారం తీసుకోవచ్చు. పోటీలో పాల్గొనేవారు 100/- 81790 19623 కు ఫోన్ జూజీఎ చేసి, ఆ రిసిప్ట్, పోటీ ప్రతినిధి 8333949623 వాట్సాప్ కానీ bettersocietyind@gmail.com మెయిల్ కు పంపాలి.

# ఇండీ కూటిమి స్టార్ క్యాంపెయినర్లు వివిధ రకాల కేసుల్లో ఆర్థిక నేరసతులు

## -జైలులో ఉండి బెయిల్ పొంది వచ్చిన వ్యక్తులు ప్రజలకు గ్యారంటీ ఇచ్చేది..?

## -బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

హైదరాబాద్ మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండీ కూటిమికి సంబంధించిన స్టార్ క్యాంపెయినర్లు వివిధ రకాల కేసుల్లో (ఆర్థిక నేరాలు, ఏసీబీ, మనీలాండరింగ్, పరువునష్టం దావా కేసులు శిక్షపడి జైలులో ఉన్నారు. లేదా వ్యక్తిగత పూచీకత్తుతో బెయిల్ మీద బయటకు వచ్చి 18వ లోక్ సభ సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం చేయడం విడ్డూరంగా ఉంది. వీళ్లే జైలులో ఉండి బెయిల్ పొంది వచ్చిన వ్యక్తులు ప్రజలకు ఏంది గ్యారంటీ ఇచ్చేది..? వీళ్లా ప్రచారానికి వచ్చి మాట్లాడేది అంటూ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిపై డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్ వేసింది భారత రాజ్యాంగాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడం కోసం గడిచిన 50 సంవత్సరాల అనుభవాల సందర్భాలను దృష్టిలో పెట్టుకుని సమీక్షించేందుకు వేసిన కమిషన్. అంతేకాని, రిజర్వేషన్ల రద్దు కోసం వేసిన కమిషన్ ఎంతమాత్రం కూడా కాదు. ఇది పార్లమెంటు ఆమోదంతో వేసిన కమిషన్. కమిషన్ తనయొక్క నివేదికలో ఎక్కడా కూడా రిజర్వేషన్లను రద్దు చేయాలని చెప్పలేదు. కాని, జైలు నుంచి బెయిల్ మీద విడుదల అయిన నేటి తెలంగాణ ముఖ్యమంత్రి మాట్లాడుతున్న మాటలేంటి..? నువ్వే పర్సనల్ బాండ్ మీద విడుదలై ప్రజలకు గ్యారంటీలు ఏంటి ఇచ్చేది..? వెంకటాచలయ్య కమిషన్ ను సరిగ్గా చదువుకో.. దేనికోసం వేశారో తెలుసుకో...!ఆ తర్వాత ప్రసంగాలకు వెళ్లు అంటూ డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ గా చెప్పుకుంటున్న రాహుల్ గాంధీ బెయిల్ మీద బయటకొచ్చి ప్రచారం చేస్తున్నారు.రాహుల్ గాంధీ మీద అనేక కేసులు ఉన్నాయి. పరువు నష్టం దావా కేసులో రెండు సంవత్సరాలు శిక్ష పడితే కోర్టు నుంచి బెయిల్ పై వచ్చి బయటతిరుగుతున్నారు.నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఇద్దరు బెయిల్ మీద ఉన్నారు.అహ్మదాబాద్ కోర్టు ఒక బెయిల్, జూల్ 4 2019లో ముంబై కోర్టు ఒక బెయిల్, నవంబర్ 2016లో భీవండి కోర్టు ఒక బెయిల్, గాంధీ నగర్, గౌహతి కోర్టు ఒక్కొక్క బెయిల్ ఇచ్చాయి. రూ.50వేల ష్యూరిటీతో సెప్టెంబర్ 2016లో సూరత్ కోర్టు ఒక బెయిల్ ఇచ్చింది.

పాటియాల కోర్టులో ఒక బెయిల్ ఇచ్చింది.భారత్ జోడో యాత్ర జరుగుతున్న సందర్భం లో ఒక మహిళ పట్ల అక్కడి నిర్వాహకులు అసభ్యంగా ప్రవర్తించారని ఢిల్లీ కోర్టు రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చింది.ఒక పార్టీ స్టార్ క్యాంపెయినర్ మీద పరువు నష్టం కేసులు, అవినీతి కేసులు, ఏసీబీ కేసులు, ఈడీ కేసులు ఉన్నాయి. ఈ కేసుల్లో బెయిల్ తీసుకొని దేశ వ్యాప్తంగా ప్రచారం చేసుకుంటూ ప్రజలకు గ్యారంటీ ఇస్తడట.

ఎంత విడ్డూరంగా ఉందో ప్రజలు ఆలోచించాలి.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అనేక కేసులలో బెయిల్ మీదనే తిరుగుతున్నారు.ఆ కేసులలో వ్యక్తిగత పూచీకత్తు కింద రూ.5లక్షల బాండు మీద షూరిటీ తీసుకొని రేవంత్ రెడ్డి బయటకొచ్చారు.బెయిల్ మీద బయటికొచ్చిన వ్యక్తులు ఎన్నికల ప్రచారంలో.. ప్రజలకు తాము గ్యారంటీ అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు ..ప్రస్తుత ఎన్నికల ప్రచారంలో బెయిల్ మీద తిరుగుతున్న వ్యక్తులే ఎక్కువ ఉన్నారు.లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత, ఒక ముఖ్యమంత్రి జైలులోనే ఉన్నారు.

ఈడీ, సీబిఐ కేసులలో విచారణ ఎదుర్కొంటున్న వ్యక్తులు బెయిల్ మీద బయటికొచ్చి ఇండీ కూటమిలో ఉన్నారు.బెయిల్ మీద ఉన్నవాళ్లు మన దేశాన్ని ఉద్ధరిస్తారా..?ఇటువంటి నేతలు ప్రచారంలో వాళ్ళు మాట్లాడుతున్న తీరు చూస్తే ప్రజలు విసుక్కుంటున్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు

## -ఏవరికి లాభం .. రాజకీయవర్గాల్లో చర్చ

న్యూ ఢిల్లీ మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);దేశంలో ఇప్పటిదాకా రెండు దఫాలుగా జరిగిన సార్వత్రిక లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే ముగిసిన 189 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల శాతం 3 నుంచి 4 శాతం దాకా తగ్గింది. తొలి విడతలో 101 నియోజకవర్గాలకు పోలింగ్ జరిగితే ప్రస్తుత ఎన్నికల్లో 66.14 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 2019లో ఇవే నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో 70 శాతం దాకా ఓటర్లు ఓట్లు వేశారు. రెండో దశలో కూడా ఇదే ఓటింగ్ తీరు కనిపించింది. ఇటీవల ముగిసిన రెండో దశలో 88 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే ప్రస్తుతం 66.71 శాతం ఓటర్లు ఓట్లు వేస్తే గడిచిన ఎన్నికల్లో ఓటర్లు ఇక్కడ 70 శాతం దాకా ఓట్లు వేశారు.

మొత్తం 2019తో ప్రస్తుత పోలింగ్ శాతాన్ని పోలిస్తే 3.5 నుంచి 4 దాకా పోలింగ్ శాతం పడిపోయింది. దీనితో దేశవ్యాప్తంగా తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి మోదం, ఎవరికి ఖేదం అనే విషయమై పార్టీల్లో, పరిశీలకుల్లో భిన్న రీతుల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి రెండు దశల ఎన్నికలే ముగిశాయి. ఇంకా ఐదు దశల్లో ఎన్నికలు జరగాలి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 70 శాతం పైగా ఓట్లు పడినప్పుడు బిజెపి 302 లోక్‌సభ సీట్లతో ఘన విజయం సాధించింది. ఈ దఫా ఓటింగ్ శాతం తగ్గడంతో ఓటర్ల నిరాసక్తత నెగటివ్ ఓటును సూచిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతుండగా, ఓటింగ్ తగ్గినా , పెరిగినా తమదే మూడోసారి విజయమని బిజెపి వర్గాలు చెబుతున్నాయి.

ఓటింగ్ శాతం తగ్గడానికి మండే ఎండలే కారణమని ఎన్నికల సంఘం వర్గాలు చెబుతున్నాయి. మొదటి రెండు దశల ఎన్నికల్లో ఎండలు 44 డిగ్రీల ఫారెన్ హీట్‌కు పరిమితమైతే మే నెలలో ఇంకా ఎండలు విజృంభించే అవకాశముంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎండలు మే నెలలో 50 డిగ్రీలకు చేరినా ఆశ్చర్యం లేదని చెబుతున్నది. మండే ఎండలు, వీచే వడగాడ్పులు ప్రజలను ఇంటికే నిర్బంధం చేస్తున్నాయి. అలాంటి పరిస్థితిలో మునుముందు జరుగబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఇంకా పడిపోయే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి లాభిస్తుందనేది తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై గతంలో ఎన్నికల ఫలితాలు, సెఫాలజిస్టుల అంచనాలపై చర్చలు సాగుతున్నాయి.

అయితే ఖచ్చితంగా ఓటింగ్ తక్కువైతే, ఎక్కువైతే అధికార పక్షానికి, విపక్షానికి లాభం జరుగుతుందనే శాస్త్రీయ అంచనాలు అయితే లేవు. ఎవరికి అనుకూలంగా వారు ఓటర్ టర్నవుట్‌ను మలుచుకుని జోస్యాలు చెబుతున్నారు.

దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగబోయే ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఎ, కాంగ్రెస్ నేతృత్వంలోని ‘ఇండియా’ కూటమి హోరాహోరీగా పోరాడుతున్నాయి. తగ్గిన ఓటింగ్ అంటే ఓటర్లలో ఉదాసీనత కనిపిస్తున్నదని, ఇది ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని కాంగ్రెస్ చెబుతుండగా ఎండల కారణంగానే ఓటింగ్ శాతం తగ్గింది తప్ప మరొక కారణం కాదని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. ఓటింగ్‌లో ఎందరు పాల్గొన్నా అదంతా తమకు అనుకూల ఓటని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. 1952 నుంచి ఎన్నికల ఓట్ల శాతం, వివిధ పార్టీల గెలుపోటములను విశ్లేషిస్తే తక్కువ లేదా ఎక్కువ ఓట్లు పడితే అధికార లేదా విపక్షానికి విజయం తథ్యమనే విధంగా ఫలితాలు కనిపించడం లేదు. ఎన్నికల సెఫాలజిస్టులు మాత్రం తగ్గిన ఓటింగ్ శాతం అధికార పార్టీలకు వ్యతిరేకంగా మారే అవకాశాలే ఎక్కువని చెబుతున్నారు. దీనితో ప్రధానంగా పోటీ పడే రెండు ప్రధాన కూటముల్లో తక్కువ ఓటింగ్ భయాందోళనలు నెలకొన్నాయి.

అయినా రెండు కూటములు తమదే విజయమంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం విశేషంగా చెప్పవచ్చు. దీనిపై వాదోపవాదాలు ఎలా వున్నా 50 డిగ్రీలకు పైగా వాతావరణం పెరిగితే ప్రజలు బయటికి వచ్చి క్యూలో నిలబడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఓటింగ్ సమయం ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 5 గం. దాకా ఉంది. ఉదయం 8 దాటితే ఎండలు ప్రజలను వణికిస్తున్నాయి. దీనికి తోడు వడగాడ్పులు అనేక మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. మరోవైపు కరంటు కోతలు ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కల్పించే అవకాశాలున్నాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ఎన్నికలు జరిపి ఇప్పుడు ఓటింగ్ శాతం తగ్గిందనో, పెరిగిందనో చర్చించడం సరైనది కాదని రాజకీయ పండితులు అంటున్నారు. తెలంగాణలో ఎన్నికల సంఘం కాస్త జాగ్రత్త పడి పోలింగ్ సమయాన్ని 6 గం. దాకా పొడిగించమని అడగడం, కేంద్ర ఎన్నికల సంఘం అంగీకరించడం సరైన నిర్ణయమనే చెప్పక తప్పదు.

# ఉప్పల్‌లో ‘భారత సుదర్శన్’ ఎన్నికల ప్రచారం




మేడ్చల్ మల్కాజ్గిరి మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర ఎం.పి. అభ్యర్థిగా పోటీ చేస్తున్న భారత సుదర్శన్ ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రశాంత్ నగర్, కళ్యాణ్ నగర్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత సుదర్శన్ మాట్లాడుతూ.. మన ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారుతుండటం ఆందోళనకరమన్నారు. ఓట్లేసి గెలిపించిన తర్వాత నాయకులు పత్తా లేకుండా పోయారని, మరికొందరు కేవలం ఎన్నికల సమయాల్లోనే డబ్బు సంచులతో దిగుతున్నారన్నారు. ధనవంతులు గెలిచిన తర్వాత సామాన్యుల గురించి పట్టించుకోవడంలేదని, చట్టసభలకు తనలాంటి సామాన్యులకు ప్రజలు ఓట్లేసి గెలిపించాలన్నారు. ఉప్పల్ సమగ్రాభివృద్ధికి, ప్రజల సర్వతోముఖాభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. అన్ని రంగాల్లో ఉప్పల్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాననితనకు కేటాయించిన ‘గాజులు’ గుర్తుకే ఓటేసి గెలిపించాలని భారత సుదర్శన్ ప్రజలకు కోరారు. ఈ ప్రచారంలో పుల్లూరి శ్రీనివాస్, శివకోటి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కమతం రామకృష్ణ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

## - హాజరైన హీరో కూతురు,మంత్రి కుమార్తె



ఖమ్మం, మే 4(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం 14వ డివిజన్ మధురానగర్ కాలనీలో కమతం రామకృష్ణ ఇంటి వద్ద ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు కమతం రామకృష్ణ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీహీరో దగ్గుపాటి వెంకటేష్ కూతురు ఆశ్రిత, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె స్వప్నిక రెడ్డి, రఘురాం రెడ్డి కుమారుడు అర్జున్ రెడ్డి హాజరై హస్తం గుర్తుపై ఓటు వేసి రఘురాం రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు జ్యోతిర్మయి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, 14వ డివిజన్ పార్లమెంటరీ ఎన్నికల ఇంచార్జ్ షేక్ రషీద్, 14వ డివిజన్ అధ్యక్షులు బండి నాగేశ్వరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోట ప్రసాద్,బడే సాబ్,మూడుముంతల గంగరాజు,రామనాథం,షరీఫ్,మదర్, ఆర్కే,రఫీ,తదితరులున్నారు.

# ఓజోన్‌పై ప్రభావం .. భూమిపై ఉష్ణోగ్రత మార్పులు వడగాలులు

న్యూ ఢిల్లీ మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);భూమిపై రోజురోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మన దేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యావరణ కాలుష్యం. భూమిపై వివిధ రకాల జీవులు, అవి ఏర్పరచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణంపై పని చేయడానికి సహాయపడతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీ కూడా పర్యావరణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలలోహిత కిరణాలు, ఏరోసాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి.

వేడి, పొడి కారణంగా సంభవించే అడవి మంటలు, సముద్రపు ఆమ్లీకరణ, వేడెక్కడం వల్ల బ్లీచ్డ్ పగడాలు, తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల కారణంగా, తీరప్రాంత వరదలు, ఎడారి కారణంగా వాతావరణంలో మార్పుల వల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీని ద్వారా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలో పెరుగుదల, అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువ లోతులలో పెరగడం, తరచుగా సముద్రపు వేడి తరంగాలు, పిహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్కడం, మంచు పలకలు ధ్రువీకరణ చెందడం ఇవన్నీ కూడా పర్యావరణ మార్పుల వల్ల వస్తున్నాయి. రానున్న రోజులలో మన దేశం తీవ్రమైన వడగాడ్పులతో ఇబ్బంది పడుతుందని, వాతావరణ మార్పులపై వాతావరణ శాఖ నివేదిక గత సంవత్సరం ప్రభుత్వాన్ని హెచ్చరించింది. తాజా గా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విషయాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారత దేశంలోని మండుటెండలతో జనం ఉక్కిరిబిక్కిరి

గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండాకాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. మే నెలలో అయితే ఎండలు తీవ్రస్థాయికి చేరి వడగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే వడగా లులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడి డీహైడ్రేషన్‌కు లోనై నీరసంగా, బలహీనంగా కనిపిస్తున్నారు. 1981-1990 మధ్య కాలంలో 413 రోజులు, 2011- 2020 మధ్య కాలంలో 600 రోజులు తీవ్ర వడగాల్పులు వీచాయని భారత పర్యావరణ విభాగం వెల్లడించింది. ప్రజల ఆయుష్షు తగ్గి, పెద్దసంఖ్యలో మరణాలు సంభవిస్తాయని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండాకాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. మే నెలలో అయితే ఎండలు తీవ్రస్థాయికి చేరి వడగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే వడగాలులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడి డీహైడ్రేషన్‌కు లోనై నీరసంగా, బలహీనంగా కనిపిస్తున్నారు. 1981-1990 మధ్య కాలంలో 413 రోజులు, 2011-2020 మధ్య కాలంలో 600 రోజులు తీవ్ర వడగాల్పులు వీచాయని భారత పర్యావరణ విభాగం వెల్లడించింది. అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాల్పుల తీవ్రత 15% పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది.ఈ విధంగా ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వడగాలులు వీచి వాటి ప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది. రైతులు, వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పని చేయలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్ల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకం, చెరువు లో పెంచే చేపల పెంపకంలో అనుకున్న స్థాయిలో కన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణ తాపం రవాణా వ్యవస్థ పై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాల రేట్లు పెరిగి ప్రజలకు భారమవుతుంది. ఆహార ధాన్యాల నిలువల కోసం, వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి, వాటిని చల్లపరచడానికి ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెంటుబిల్లు కూడా అధికంగా వచ్చి నష్టపోయే అవకాశం వుంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదల కోసం అనేక చర్యలు చేపట్టాలి. చెట్లను అధికంగా నాటడం, వాటిని రక్షించడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు.ఒక్కొక్క గృహానికి అనేక వాహనాలు వాడడం, ఎసి, రిఫ్రిజిరేటర్లు వాడడం వల్ల, మొబైల్‌లు వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా, ఫ్యాక్టరీల నుండి వెలువడే వ్యర్థాలను కాల్చడం ద్వారా, వాతావరణం కలుషితమై భూమి పై కార్బన్‌డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలై, ఓజోన్‌పై ప్రభావం చూపి, భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగుతాయి. వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ, ప్రణాళికను రూపొందించి, క్షేత్రస్థాయిలో ప్రతిష్టంగా అమలు చేసినట్లయితే భూమిపై ఉష్ణతాపాన్ని అరికట్టవచ్చు. వేసవి కాలంలో ఉష్ణ తాపాన్ని, వడగాలు లను అధిగమించాలంటే వాతావరణం చల్లగా ఉన్నప్పుడు మాత్రమే బయటికి వెళ్లాలి. అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా సమయంలో బయటకు వెళ్లకూడదు. బయటికి వెళ్లేటప్పుడు గొడుగు పట్టుకొని మరికొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అలాంటప్పుడే వడగాలుల నుండి మనల్ని మనం రక్షించుకోగలం. నీటిని నాలుగు నుండి ఐదు లీటర్ల వరకు ఎక్కువగా తాగాలి. ఎండ తాకిడికి ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే డాక్టర్‌ను సంప్రదించి ఆయన సలహా మేరకు పలు జాగ్రత్తలు పాటించాలి.

# ఎండల తీవ్రతతో సభలను, రోడ్ షోలను తగ్గించుకుంటున్న రాజకీయ పార్టీలు

హైదరాబాద్/విజయవాడ మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): తెలంగాణలో బడా నాయకుల సభలకు ప్రజలను తీసుకు రావడం ఇప్పుడు చాలా పార్టీలకు కష్టమైపోయింది. దాంతో అనేక సభలను, రోడ్ షోలను తగ్గించేసుకుంటున్నారు. లోక్ సభ ఎన్నికలకు ఇంకా వారం రోజుల సమయమే ఉంది. ఎండలు ఇటు తెలంగాణలోనూ,అటు ఆంధ్రలోనూ రాజకీయ పార్టీల ప్రచారానికి పెద్ద అడ&ఢంకిగా తయారయ్యాయి. ఆంధ్రలోనైతే అత్యధిక ఉష్ణోగ్రత 47 డిగ్రీల సెల్సియస్ కూడా దాటుతోంది. వడ దెబ్బకి ఇరు రాష్ట్రాలలో అనేక మంది చనిపోయారు కూడా. వచ్చే వారం అయితే ఎండలు మరింత తీవ్రం కానున్నాయి.మధ్యాహ్నం 12 నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ప్రజలు బయట తిరగొద్దని ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉదయం 10 తర్వాత నుంచి సాయంత్రం 5.00 వరకు ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల చాలా మంది ఇళ్లకే పరిమితమవుతున్నారు. నంద్యాల జిల్లాలో శుక్రవారం ఉష్ణోగ్రత 47.7 డిగ్రీల సెల్సియస్ దాటింది. ప్రకాశం, కడప జిల్లాల్లో కూడా ఎండలు మండిపోతున్నాయి.తెలంగాణలో కూడా గరిష్ఠంగా 42 డిగ్రీల సెల్సియస్ ఎండలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు 3 నుంచి 4 పబ్లిక్ మీటింగ్ లలో ప్రసంగిస్తున్నారు. ఆయన తన ఆరోగ్యం గురించి కూడా పట్టించుకోవడం లేదనే చెప్పాలి. ఆయన హెలికాప్టర్ ద్వారా ఆయా నియోజకవర్గాలకు సమయానికి చేరకుంటున్నారు.బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ అయితే చాలా వరకు సాయంత్రం దాటాకే ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఆయన బస్సు యాత్ర ద్వారా రోజుకు ఒకటి లేక రెండు పబ్లిక్ మీటింగ్ లలో ప్రసంగిస్తున్నారు. బిజెపి చెవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అయితే ఇటీవల తాండూర్ సెగ్మెంట్ లో ప్రచారం చేస్తూ డీహైడ్రేషన్ కు గురయ్యాడు. ఇప్పుడాయన ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్)ను త్రాగు నీటితో కలుపుకుని ప్రచారం చేస్తున్నాడు. అసదుద్దీన్, అక్బరుద్దీన్, మాధవీలత అయితే పొద్దున, సాయంత్రం అన్న తేడా లేకుండా ప్రచారం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అయితే రోజుకు రెండు మూడు జిల్లాల్లో బస్సు యాత్ర కొనసాగిస్తూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఆయన రోడ్ షోకు జనం కూడా బాగానే వస్తున్నారు. ఇక మాజీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు అయితే హెలికాప్టర్ లో తిరుగుతూ రోజుకు రెండు మూడు జిల్లాల్లో ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు.

# అవ్వా, తాతా బాగున్నారా.. హోమ్ ఓటింగ్‌లో కలెక్టర్ ఆత్మీయ పలకరింపు




కరీంనగర్, మే 3 : నమస్కారం..అవ్వా తాతా బాగున్నారా.. అవ్వకు సరిగా కండ్లు కనిపించడం లేదు.. కదా ఎలా పనులు చేసుకుంటున్నారు.. పిల్లలు ఎందరూ.. అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఓ వృద్ధ దంపతులను ఆత్మీయంగా పలకరించారు.. జిల్లా కలెక్టరే స్వయంగా ఇంటికి వచ్చి ఆత్మీయంగా పలకరించడంతో వారు చాలా ఆనంద పడ్డారు.. ఈ ఘటన హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో శనివారం జరిగింది. జూపాక గ్రామంలో సట్ల కనకలక్ష్మి ఇంటి వద్దే ఓటు హక్కును వినియోగించుకుంది. ఈ మేరకు సిబ్బంది ఏర్పాట్లు చేపట్టారు.

ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. కనకలక్ష్మి, వారి భర్తతోనూ మాట్లాడారు. ఎంత మంది పిల్లలు.. కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. తమకు ఎలాంటి వ్యవసాయం లేదని, దేవుడి దయతో బతుకుతున్నామని వృద్ధ దంపతులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ? హుజురాబాద్ నియోజకవర్గంలో 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు హోమ్ ఓటింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అర్హులైన వృద్ధులు 183 మంది ఉన్నారని, శుక్రవారం 91 మంది హోమ్ ఓటింగ్ ను వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో రమేష్ బాబు, తహసిల్దార్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చెల్లిని మిస్ అవుతున్నారా..

## -సరైన సమాధానం చెప్పడానికి సంకోషిస్తున్న జగన్

## -ప్రశ్నలు అడిగితే టెన్షన్ .. ఏపీ ప్రజల మదిలో మెదులుతున్న ప్రశ్నలు

అమరావతి మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఏపీ సీఎం జగన్ కన్ఫ్యూజన్‌లో ఉన్నారా.. ఓటమి భయం ఆయనను వెంటాడుతుందా.. ఐదేళ్ళలో రాష్ట్రానికి ఏం చేశామో చెప్పుకునే పరిస్థితుల్లో లేరా.. ఏ ప్రశ్న వేసినా సూటిగా ఎందుకు సమాధనాం చెప్పలేకపోతున్నారు.. సరైన సమాధానం చెప్పడానికి ఎందుకు సంకోషిస్తున్నారు.. ప్రశ్నలు అడిగితే టెన్షన్ ఎందుకు పడుతున్నారు.. ఇప్పుడు ఏపీ ప్రజల మదిలో మెదులుతున్న ప్రశ్నలు ఇవే.. ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జగన్ ప్రతి ప్రశ్నకు చెప్పిన సమాధానం ఏపీ ప్రజల్లో అనేక అనుమానాలు కలిగించేలా ఉన్నాయి.

ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు తెలిసిన జగన్.. తనకు ఎన్ని సీట్లు వస్తాయనేదానిపై క్లారిటీ ఉన్నప్పటికీ.. యాంకర్ అడిగిన ప్రతిప్రశ్నకు నిజాయితీగా కాకుండా.. తనను సమర్థించుకోవడానికే సమాధానం చెబుతున్నారా అనే విధంగానే ఇంటర్వ్యూ సాగింది. ఐదేళ్ళలో రాష్ట్రంలో వచ్చిన మార్పులు, కేంద్ర రాజకీయాలు, వైసీపీ గెలు?కునే సీట్లు, చెల్లి షర్మిల గురించి అడిగిన ప్రతిప్రశ్నకు ఇష్టం లేనట్లే సమాధానం చెప్పినట్లు కనిపించింది. చేతులారా చెల్లిని దూరం చేసుకున్న జగన్.. తాను తన చెల్లి షర్మిలను మిస్ అవుతున్నా అంటూ చెప్పిన సమాధానంపై నెటిజన్లు ఓ ఆట ఆడుకుంటున్నారు. చెల్లిని కావాలనుకునే వ్యక్తి ఎందుకు దూరం చేసుకున్నారంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.షర్మిలను మిస్ అవుతున్నారా అంటూ జగన్‌ను యాంకర్ ప్రశ్న వేయగా.. తప్పకుండా.. ఎందుకు కాదంటూ ఎదురు ప్రశ్న వేశారు. దీని కోసం ఎలా ఆలోచిస్తున్నారని అడగ్గా.. అనుకోకుండా తాను వేరే లైన్ తీసుకుందని సమాధానం చెప్పి చేతులు దులుపుకున్నారు. చెల్లిని మిస్ అయినట్లు అయితే నాలుగేళ్లుగా తన గురించి ఎందుకు పట్టించుకోలేదంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. చెల్లిపై ప్రేమ ఉంటే తనను పిలిచి మాట్లాడిఉండేవాళ్లు కదా.. ఇంటర్వ్యూలో ఏదో చెప్పాలని జగన్ సమాధానం చెప్పినట్లుగానే కనిపించిందని మరికొంతమంది విమర్శిస్తున్నారు. మొత్తానికి ప్రతి ప్రశ్నకు దాటవేసే ధోరణిలోనే సమాధానలు చెప్పినట్లు ఇంటర్వ్యూలో స్పష్టమైంది.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే నన్ను చంపినట్టే.. మహాధర్నాలో మోత్కుపల్లి భావోద్వేగం



హైదరాబాద్, మే 4:పార్లమెంటు ఎన్నికల్లో తమ సామాజికవర్గానికి ఒక్క ఎంపీ టికెట్ కూడా ఇవ్వకపోవడంపై మాదిగలు మండిపడ్డారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తనను చంపినట్టే అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని మోత్కుపల్లి నర్సింహులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మనల్ని ఎందుకు గుర్తించడం లేదంటూ కంటతడిపెట్టారు. అందరూ ఏకమై ఈ ఎన్నికల్లో మాదిగల బలమేంటో కాంగ్రెస్‌కు తెలిసేలా చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి పుట్టకముందే తాను ఎమ్మెల్యేను అని.. రేవంత్ బెదిరింపులకు బెదిరేది లేదని స్పష్టం చేశారు. తమకు గౌరవం ఇవ్వకపోతే కాంగ్రెస్‌ను పాతిపెడతామని హెచ్చరించారు.

కాంగ్రెస్ ఎస్సీల వర్గీకరణ చేయలేకపోయిందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎంపీ సెగ్మెంట్లతో పాటు, కంటోన్మెంట్‌లో ఒక్క టికెట్ కూడా మాదిగలకు కేటాయించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన వివేక్, కడియం కుటుంబానికి కూడా టికెట్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి కుమార్తె కావ్య ఎంపీ టికెట్ తెచ్చుకునేంతవరకు కూడా ఆమెకు కాంగ్రెస్ పార్టీలో కనీసం సభ్యత్వం కూడా లేదని తెలిపారు. అలాంటప్పుడు కాంగ్రెస్‌కు మాదిగలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. మాదిగలను కాంగ్రెస్ అవమానపరిచిందని మండిపడ్డారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మాదిగలు, బీసీలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈసీ అనుమతితోనే మహాధర్నా చేస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ దీక్షపై కూడా మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. రాజ్యాంగం కోసం కాంగ్రెస్ ధర్నా చేయడం లేదని.. మాదిగల వల్ల నష్టం కాబట్టే ధర్నా చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగానికి ఎలాంటి ప్రమాదం లేదు.. మాదిగల ఓట్లతో కాంగ్రెస్‌కు మాత్రం ప్రమాదం ఉందన్నారు.

సీట్ల కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్న కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలని పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని పిలుపునిచ్చారు. మందకృష్ణ ప్రేరణతో గ్రూప్1 ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ సమాధి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు.

## పట్టపగలే బ్యాంకు దోపిడీ.. ఎస్‌బీఐ బ్రాంచ్‌లో రూ.20 లక్షలు లూటీ

ఇంఫాల్, మే 4: సాయుధులైన ఐదుగురు వ్యక్తులు పట్టపగలు బ్యాంకు దోపిడీకి పాల్పడ్డారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్రాంచ్‌లో రూ.20 లక్షలు లూటీ చేశారు. దీంతో సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. జాతుల మధ్య పోరాటంతో అట్టుడుగుతున్న మణిపూర్‌లో ఈ సంఘటన జరిగింది. గురువారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో చురచంద్‌పూర్ జిల్లాలోని కే సాల్‌బంగ్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లోకి ఐదుగురు వ్యక్తులు చొరబడ్డారు. సాయుధులైన ఆ వ్యక్తులు ముఖాలకు మాస్కులు ధరించారు. ఆయుధాలతో బ్యాంకు సిబ్బందిని బెదిరించి సుమారు రూ.20 లక్షలు దోచుకున్నారు. అనంతరం అక్కడి నుంచి పారిపోయారు.

కాగా, బ్యాంకు దోపిడీ గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బ్యాంకులోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. నిందితులను గుర్తించి వారిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు.

# చాయ్ తాగి, రైతులతో ముచ్చటించి.. సిరిసిల్ల రైతుబజార్‌లో కేటీఆర్ ప్రచారం



రాజన్న సిరిసిల్ల, మే 4(నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బీ. వినోద్ కుమార్‌కు మద్దతుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖఖీ) సిరిసిల్ల పట్టణంలో ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని రైతుబజార్‌లో బీఆర్ఎస్‌కు ఓటేయాలని రైతులు, వ్యాపారులను కోరారు. వారి కష్టసుఖాలను అడిగితెలుసుకున్నారు. అక్కడే ఉన్న ఓ హోటల్‌లో స్థానికులతో కలిసి చాయ్ తాగారు. అనంతరం మాట్లాడుతూ.. ఓట్లు అడిగేందుకు రైతు బజారుకు వచ్చానని చెప్పారు. ఈ సందర్భంగా తాము కూర్చుని కూరగాయలు అమ్ముకునేలా షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని రైతులు కోరారని చెప్పారు. దీంతో 24 గంటల్లోపు వారికి తాత్కాలిక వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కేసీఆర్ ఉన్నప్పుడే బాగుందని, కేసీఆర్ ప్రభుత్వం పోయిన తర్వాత తమ వాగుల్లో నీళ్లు పోయాయని, ఓ నెల పింఛన్ కూడా రాలేదని ఆవుదర వ్యక్తంచేశారని తెలిపారు. మళ్లీ కేసీఆర్ వస్తేనే పేదలకు బాగుంటుందని అంతా అన్నారని చెప్పారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారని, రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇంకా సరిగా రాలేదన్నారని తెలిపారు. వారి స్పందన చూస్తుంటే కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ మంచి మెజార్టీతో గెలుస్తారని నమ్మకముందని చెప్పారు.

# నేతలను వెంటాడుతున్న ఓటమి భయం!

అమరావతి/హైదరాబాద్ మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )ఎవరైనా రాజకీయ నాయకుడు ఫలానా చోట సభ పెడుతున్నారన్నా.. నియోజకవర్గానికి వచ్చేస్తున్నారని తెలిసినా ఇక సామాన్యులు మొదలుకుని కార్యకర్తలు, నేతల వరకూ ఏ రేంజ్‌లో హడావుడి చేస్తారో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఇక జగన్ విషయానికొస్తే.. జగన్ సొంత జిల్లాకు వెళ్లినా.. టీడీపీ కంచుకోటలకు వెళ్లినా ఒక్కటే జనం.. ఘన స్వాగతమే లభించింది. జనం మాత్రం వస్తున్నారు.. ఈ జనాలంతా పోలింగ్ వరకూ మనతోనే ఉంటారా..? అని ఒకరిద్దరు పెద్దలను జగనే స్వయంగా అడిగారట. మరోవైపు.. ఇప్పటి వరకూ వైనాట్ 175 అన్న జగన్.. ఇప్పుడు ఆ ఊసే ఎత్తట్లేదు. ఎందుకంటే అన్నీ సక్రమంగానే ఉన్నా ఎక్కడో లోలోపల భయం మాత్రం వెంటాడుతూనే ఉందట. ఎందుకంటే.. ఒక సభకు మించి.. ఇంకో సభకు జనం వచ్చినా సరే పరిస్థితులు మాత్రం అనుకూలంగా లేవనే చర్చ వైసీపీలో నడుస్తోందట. ఇందుకు మేనిఫెస్టో.. ఐదేళ్ల పాలనపై ఉన్న వ్యతిరేకత, అవినీతి.. అభివృద్ధి లేకపోవడమే ఇందుకు కారణమని ప్రజలు చెప్పుకుంటున్న పరిస్థితి. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. పట్టుమని పదిరోజులు కూడా పోలింగ్ లేకపోవడంతో.. ఇక చివరిగా అస్త్రాలు సంధించడానికి అధికార, ప్రతిపక్షాలు సన్నాహాలు చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో వైసీపీ గురించి.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురించి ఓ ఇంట్రెస్టింగ్ విషయం బయటికొచ్చింది. 'సిద్ధం' పేరిట వరుస సభలు.. 'మేమంతా సిద్ధం' అంటూ బస్సు యాత్ర నిర్వహించిన జగన్ రెడ్డికి ఏ జిల్లాకు వెళ్లినా.. ఏ నియోజకవర్గానికి వెళ్లినా జనం బ్రహ్మరథం పట్టారు. ఎక్కడికెళ్లినా, ఎటు చూసినా జగన్ చుట్టూరా జనమే కనిపించారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇసుకేస్తే రాలనంత మంది జనం సభలకు వచ్చేశారు. ఇంకేముందిలే గెలిచేశామని జగన్ అండ్ కో అనుకుంటున్నప్పటికీ ఓటమి భయం మాత్రం వెంటాడుతూనే ఉందట.

నాడు కేసీఆర్.. నేడు జగన్!

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎక్కడ సభలు పెట్టినా జన సందోహమే. కానీ పోలింగ్ రోజున మాత్రం అబ్బే.. అదంతా సభల వరకే అన్నట్లుగా హస్తం గుర్తుపై ఒక్కటే గుద్దుడు.! ఐదేళ్ల పాటు ఎన్నున్నా.. ఏం జరిగినా సరే 'గులుగుడు గులుగుడే.. గుద్దుడు గుద్దుడే' అన్నట్లుగా ప్రజల్లో పరిస్థితి ఉంటుందని బీఆర్ఎస్ పెద్దలు భావించారు.. సీన్ కట్ చేస్తే అసెంబ్లీలో ఎన్నికల్లో కారు పార్టీ ఘోరాతి ఘోరంగా ఓడిపోయింది. ఇప్పుడు జగన్ విషయంలో కూడా వైసీపీ నేతలకు ఇదే భయమట. జనాలు ఏమనుకుంటున్నా సరే.. ఈ ఐదేళ్లలో ఏదో ఒకరూపంలో ఇంటింటికీ పథకాల రూపంలో లక్షల్లో డబ్బులిచ్చాం.. ఖచ్చితంగా ఓటేసి గెలిపిస్తారు.. ఆదరిస్తారని అనుకున్న వైసీపీ.. ఇప్పుడు డైలమాలో పడిందట. పథకాలు తీసుకున్న వాళ్లంతా ఓటేయాలని ఏముంది..? ఈ పథకాలకు మించే కూటమి మేనిఫెస్టో ఉండటంతో అధికార పార్టీలో ఒకింత ఆందోళన మొదలైందట. ఒక్క మాటలో చెప్పాలంటే.. కూటమి మేనిఫెస్టో వచ్చిన తర్వాత సీన్ మొత్తం మారిపోయిందనేది గ్రౌండ్ లెవల్‌లో జరిగిన చర్చ. తెలంగాణలో జరిగిన సీన్.. ఏపీలోనూ ఎక్కడ రిపీట్ అవుతుందో అని పార్టీ శ్రేణులు భయపడిపోతున్నాయట. ఏం జరుగుతుందో.. జనాలు ఎటువైపు ఉన్నారో తెలియాలంటే జూన్-04 వరకూ వేచి చూడాల్సిందే మరి.

# కులగణనకు కట్టుబడిన కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా ఉంటాం

### - సీఎం రేవంత్ తో బీసీ సంఘాల భేటీ

హైదరాబాద్ మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దేశవ్యాప్తంగా సామాజిక, సమగ్ర కులగనణ చేసి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచుతామని కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టోలో పేర్కొన్న దాన్ని స్వాగతిస్తున్నామని,బీసీల డిమాండ్లను కాంగ్రెస్ పార్టీలో మేనిఫెస్టోలో చేర్చిన దర్మిలా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బీసీలు అండగా ఉంటారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ



అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.నేడు హైదరాబాదులోని రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి, పిసిసి కార్యనిహాక అధ్యక్షకులు మహేష్ కుమార్ గౌడ్ తో సిఎం నివాసంలో బీసీ సంఘాల నేతలు బేటీ అయ్యారుఈ సందర్భంగా మొదటగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీ కులగరణ చేసి బీసీ రిజర్వేషన్లు పెంచుతామన్న హామీ మేరకు తాము కులగనాన చేపట్టడానికి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేశామని కులగలను కోసం 150 కోట్లు బడ్జెట్ కూడా కేటాయించామని ఎన్నికల కోడ్ ముగియగానే కులగరణ చేపట్టి బీసీ కులాల లెక్కలు తీస్తామని ఆయన అన్నారు ఇదే సమయంలో దేశవ్యాప్తంగా ఇండియా కూటమి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సమగ్ర సామాజిక. కులగణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు పెంచడమే కాకుండా మహిళా బిల్లులో బీసీ మహిళకు సబ్ కోటా, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ తదితర బీసీ డిమాండ్లను నెరవేర్చడానికి రాహుల్ గాంధీ కంకణబద్ధులై ఉన్నారని దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులగనలపై మొదట సంతకం చేస్తామనిరాహుల్ గాంధీ గారు స్పష్టమైన హామీ ఇచ్చినందున దేశంలోని, రాష్ట్రంలోని బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాలని రేవంత్ రెడ్డి బీసీ సంఘాల నేతలను కోరారు బీసీల ఆకాంక్షలను, బీసీల డిమాండ్లను దేశవ్యాప్తంగా పరిష్కరించి బీసీల రాజకీయ రిజర్వేషన్లు పెంచడానికి బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఇలాంటి సమయంలో దేశవ్యాప్తంగా అలాగే తెలంగాణారాష్ట్రంలోకూడా కాంగ్రెస్ పార్టీకి బీసీలంతా కఅండగా ఉంటారని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు సీఎంను కలిసిన వారిలో బీసీ కుల సంఘాల జేఏసీ కో చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ ,బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్, జాజుల భాస్కర్ తదితరులు ఉన్నారు

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### - డిసిసిబి డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం, మే 4(నేటినిజం ప్రతినిధి): ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలుఅభివృద్ధి సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని ప్రచారంలో ఇచ్చిన హామీలను,పథకాలను అమలు చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని మాటతప్పని కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచార నిర్వహణలో భాగంగా ఏన్కూర్‌లో జరిగిన కురుమ,యాదవ ముఖ్యుల సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు అభివృద్ధితో సంతోషంగా ఉన్నారంటే, భూములకు రేట్లు పెరిగి అభివృద్ధి జరిగిందంటే ప్రపంచ సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం అభివృద్ధి చెందిందంటే గత పది సంవత్సరాల క్రితం కులవృత్తులు ఎంతో గొప్పగా అభివృద్ధి జరిగాయంటే ముఖ్యంగా బీసీ వర్గాలలోని ప్రధానమైన కురుమ యాదవులకు సంక్షేమం అభివృద్ధి జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే మాత్రమే సాధ్యపడిందని తెలిపారు. కురుమ యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం ప్రోత్సహించడానికి సంఘాలుగా గుర్తించి ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా ఎన్సీడీసీ లాంటి నిధులు మంజూరు చేసి ఉచితంగా గొర్రెలకు బీమా చేయడం జరిగిందని అంతేకాకుండా ఆనాడు కాంగ్రెస్ పార్టీ పెట్టిన ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరికి లక్ష రూపాయల ఎక్స్గ్రేషియా పథకం ఈనాటికీ అదే అమలవుతోంది. ఎక్స్‌గ్రేషియా ఆరు లక్షల రూపాయల వరకు పెంచుతామని మాట ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని గొర్రెలు ఇస్తామని రెండు సంవత్సరాలపాటు డీడీలు కట్టించుకుని తర్వాత చేతులెత్తేసిందని దళితులను దళిత బంధు పేరిట మోసం చేయడం జరిగిందని బిఆర్ఎస్ పాలనలో నాయకుల అధికారుల పెత్తనమే జరిగిందని కానీ కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన ఎన్సీడీసీ పథకం ద్వారా కురుమ,యాదవులు సొంతంగా ఎవరి ప్రమేయం లేకుండా వారే ఇష్టమైన చోట గొర్రెలు కొనుక్కోవడం జరిగిందని తెలిపారు. నిష్పక్షపాత పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించి రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వరదబోయిన నరసింహారావు, కాలసాని నరసింహారావు, పల్లె బోయిన నాగేశ్వరరావు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, అల్లాడి నరసింహారావు, రేళ్ళ శ్రీను, వరదబోయిన బాబురావు, బడేటి వెంకయ్య, బడేటి ఉప్పలయ్య, మొగిలి కోటేషు, మొగిలి ఉప్పలయ్య, మొగిలి లింగయ్య, ఇమ్మడి సతీష్, వాకధాని లాలయ్య, గోళ్ళ నరేష్, మర్రి ఐతం రాజు, మర్రి మహేష్, రాచబంటి పురుషోత్తం, రేళ్ళ నరసింహారావు, తిరుమల రావు, సత్తి వెంకటేశ్వర్లు, గొల్ల చిన్నస్వామి, గోసు వీరభద్రం, వరదబోయిన రమేష్, నాగనబోయిన నరసింహారావు, చీటి ముత్తయ్య, చిర్రా కృష్ణయ్య, దొంతబోయిన నాగేశ్వరరావు, ఇమ్మడి వీరభద్రం, నరసింహారావు, తదితరులున్నారు.




శ్రీలేఖ సాహితి, వరంగల్

ఆహ్వానము

చెన్నమనేని రంగనాయకమ్మ స్మారక విశిష్టాద్వైత జాతీయ సాహిత్య పురస్కారం

12-05-2024 సాయంత్రం 5.00 గంటలకు

గౌ॥ శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారి గృహములో

జూబ్లీ హిల్స్, హైదరాబాద్

ముఖ్య అతిథి

"పద్మవిభూషణ్" గౌ॥ శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు

మాజీ ఉపరాష్ట్రపతి, భారత ప్రభుత్వం

సభాధ్యక్షులు

డా॥ రేవూరి అనంత పద్మనాభరావు

సత్కారములు

శ్రీమతి శ్రీదేవి మురళీధర్

హైదరాబాద్

డా॥ వైష్ణవ వేంకటరమణమూర్తి

నంద్యాల

శ్రీ గార రంగనాథం

రాజాం, విజయనగరం జిల్లా

పుస్తకావిష్కరణలు

శ్రీభాష్యము - కరదీపిక

వేదాంత దేశికులు - హంస సందేశము


# బాధిత కుటుంబానికి పరామర్శ



రాజన్న సిరిసిల్ల, మే 4(నేటినిజం ప్రతినిధి): మేడిపల్లి మండలం ఈదుల లింగంపేట గ్రామానికి చెందిన ఈట్టేడు గంగారెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని శనివారం బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్ , వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి గూడూరు ప్రవీణ్, మాజీ జెడ్పీ చైర్పర్సన్ తుల ఉమ, మండల అధ్యక్షుడు సత్తి రెడ్డి, ఎంపీటీసీ అజిత్ రావు, తదితరులు ఉన్నారు.

# మరోసారి జగన్‌కు ఛాన్స్ ఇస్తే.. సర్వం గోవిందా : నారా లోకేష్



అమరావతి, మే 4: "3 నెలలు రాజకీయాలు చేద్దాం. మిగతా 4 సంవత్సరాల 9 నెలలు అభివృద్ధి చేయాలని చంద్రబాబు నమ్ముతారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. గండికోట ప్రాజెక్టుని పూర్తి చేసి పులివెందులకు కూడా నీళ్లు అందించిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. కానీ అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తానని హామీ ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. కడప జిల్లా రాజంపేట బహిరంగ సభలో మాట్లాడుతూ,. టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన అభ్యర్థించారు.

" టిడిపి ప్రభుత్వ హయాంలో రూ.12-15 లక్షల కోట్ల ఒప్పందాలను కుదుర్చుకున్నాం. 35 లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు ఒప్పందాలు చేసుకున్నాం. దాంట్లో భాగంగానే కియా మోటార్స్ వచ్చింది. అందులో 50 వేల మంది పనిచేస్తున్నారు. హెచ్‌సీఎల్ కంపెనీ వచ్చింది. అందులో 2 వేల మంది పని చేస్తున్నారు. ఈ విధంగా 44 వేల పరిశ్రమలు తీసుకొచ్చి 6 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధిని తెలుగు దేశం పార్టీ కల్పించింది. కడపలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాం. రూ.100 కోట్లతో ఒంటిమిట్ట దేవాలయాన్ని తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చేసింది. గండికోటను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాం. కడప దర్గాను కూడా అభివృద్ధి చేశాం" అని నారా లోకేశ్ అన్నారు.

'ఒక్క అవకాశం' అని అడిగితే అందరూ పడిపోయారు..

'ఒక్క అవకాశం' అనే మాటకు 2019లో అందరూ పడిపోయారని జగన్‌పై లోకేశ్ విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2.30 లక్షల ఉద్యోగాలు ఇస్తానంటూ యువతను జగన్ మభ్యపెట్టారని ధ్వజమెత్తారు. ఒక్క ఉద్యోగమైనా ఇప్పించారా అని ప్రశ్నించారు. ఇక 25 మంది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తానని చెప్పిన జగన్ రాష్ట్రాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. ఆ పార్టీకి 22 మంది ఎంపీలు, 9 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారని, కానీ ఏనాడూ పార్లమెంటలో వాళ్లు ఏపీ గురించి మాట్లాడలేదని విమర్శించారు. 2019 ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసీపీని గెలిపించారని, కానీ ఒక్క పరిశ్రమనైనా జిల్లాకు తీసుకొచ్చారా.. ఒక్కరికైనా ఉద్యోగం కల్పించారా.. అని లోకేశ్ ప్రశ్నించారు.

# సోనియమ్మకు రుణపడి ఉంటా...

## – ముఖ్యమంత్రి పాల్గొన్న జనజాతర సభలో ఖమ్మం ఎంపీఅభ్యర్థి రఘురాం రెడ్డి



భద్రాద్రికొత్తగూడెం, మే 4 (నేటినిజం ప్రతినిధి) : తనకు ఖమ్మం లోక్ సభ టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి ఎప్పటికీ రుణపడి ఉంటానని కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన జన జాతర సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, పొంగులేటి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, ఉభయ జిల్లాల ఎమ్మెల్యేలు హాజరవగా..వారి సమక్షాన ప్రసంగించారు. కేవలం 150 రోజుల్లో ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. ఎన్నికల అనంతరం రుణమాఫీ, పక్కా ఇళ్లు, రేషన్ కార్డులు తదితర సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. అప్పటికే ఉన్న వాటిలో కోటి ఉద్యోగాలు పీకారని విమర్శించారు. రాముడి పేరు చెప్పి మత రాజకీయాలు చేస్తోందని చెప్పారు. మతాల చిచ్చు మనకొద్దని, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

– ప్రజలకు రఘురాం రెడ్డిని పరిచయం చేసిన రేణుకా చౌదరి

ముఖ్యమంత్రి పాల్గొన్న జన జాతర సభలో సభాధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అభ్యర్థన మేరకు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి..కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డిని వేదికపై నుంచి ప్రజలందరికీ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అధిష్టానం ఆదేశం తో వచ్చిన ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. వారి ఆస్తులను ఆ రోజుల్లోనే ప్రజలకు, ప్రభుత్వానికి పంచిన గొప్ప వారని గుర్తు చేశారు. రాజ్యసభలో తాను, లోక్ సభలో రఘురాం రెడ్డి, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉంటే రాష్ట్రానికి వచ్చే నిధులు ఎవ్వరూ ఆపలేరు అని రేణుక చౌదరి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత రామసహాయం రఘురాం రెడ్డికి వచ్చే మెజారిటీ చూసి గల్లీ సందుల్లో ఉన్న బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదరాలి అని, అంత గొప్పగా ఫలితం ఇవ్వాలని కోరారు.

# ఈవీఎంల కమిషనింగ్ పకడ్బందీగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, మే 4(నేటినిజం ప్రతినిధి): ఈ నెల 13 న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. శనివారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపడుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.

ఈవీఎంలపై సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరు పరిశీలించాలన్నారు. అలాగే స్ట్రాంగ్‌రూమ్ నిర్వహణ వివరాలను ఏఆర్ఓలను అడిగి తెలుసుకున్నారు.

### –ఫెసిలిటేషన్ కేంద్రాల సందర్శన

సిరిసిల్ల లోని గీతా నగర్ పాఠశాలలో, వేములవాడ లోని నూతన గ్రంథాలయ భవనంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్, సిరిసిల్ల ఏఆర్ఓ పి.గౌతమి, వేములవాడ ఏఆర్ఓ రాజేశ్వర్, సిరిసిల్ల ఆర్డీఓ రమేష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మిరాజం, తహసీల్దార్లు షరీఫ్ మోహినొద్దీన్, మహేశ్ కుమార్, తదితరులు ఉన్నారు.


## అమృతలత – అపురూప అవార్డ్స్ – 2024

తేదీ: 19-05-2024 ఆదివారం, సా॥ 4.15 గం॥లకు

**కార్యక్రమ సరళి**

వేదిక: ఎన్.టి.ఆర్.ఆడిటోరియం, పి.ఎస్.తెలుగు యూనివర్సిటీ, నాంపల్లి, హైదరాబాదు.

| | | |
|---|---|---|
| హై టీ | | - 04.15 - 04.50 pm |
| అతిథులను, అవార్డు గ్రహీతలను వేదికపైకి ఆహ్వానించడం | | - 04.50 - 05.00 pm |
| జ్యోతి ప్రకాశనం | అతిథులచే.... | - 05.00 - 05.05 pm |
| ప్రార్థన గీతం | - యామిని శ్రీపాద | - 05.05 - 05.10 pm |
| అవార్డుల నేపథ్యం | - డా. అమృతలత | - 05.10 - 05.15 pm |
| అతిథుల పరిచయం మరియు జ్ఞాపికల ప్రదానం | | |
| డా.వోలేటి పార్వతీశం (ముఖ్యఅతిథి) | పరిచయకర్త : కిరణ్‌బాల | - 05.15 - 05.20 pm |
| డా.అలేఖ్య పుంజాల (విశిష్టఅతిథి) | పరిచయకర్త : ఏ.తారాచౌదరి | - 05.20 - 05.25 pm |
| తులసి (ఆత్మీయఅతిథి) | పరిచయకర్త : టి.కవిత | - 05.25 - 05.30 pm |
| 'అభినందన' పుస్తకావిష్కరణ (అవార్డు గ్రహీతల పరిచయాలతో కూడిన సావనీర్) | ఆవిష్కర్త: డా.వోలేటి పార్వతీశం | - 05.30 - 05.40 pm |
| అతిథులతో అవార్డు గ్రహీతల గ్రూప్ ఫోటో | | - 05.40 - 05.50 pm |
| అతిథుల సందేశాలు: | డా.వోలేటి పార్వతీశం | - 05.50 - 05.55 pm |
| | డా.అలేఖ్య పుంజాల | - 05.55 - 06.00 pm |
| | తులసి | - 06.00 - 06.05 pm |
| అమృతలత జీవన సాఫల్య పురస్కారాలు (అవార్డ్స్ ప్రదాత : డా.హిమచందన్) | | |
| డా.కె.వి.కృష్ణకుమారి | - పరిచయకర్త : సమ్మెట విజయ | - 06.05 - 06.10 pm |
| డా.ఆలూరి విజయలక్ష్మి | - పరిచయకర్త : విశ్వైక | - 06.10 - 06.15 pm |
| అపురూప అవార్డ్స్ ప్రదానం | | |
| జి.యస్. లక్ష్మి | - పరిచయకర్త : చాడా లలితాదేవి; అవార్డు ప్రదాత : చాడా లలితాదేవి | - 06.15 - 06.20 pm |
| సిహెచ్.సుశీలమ్మ | - పరిచయకర్త : అత్తలూరి విజయలక్ష్మి; అవార్డు ప్రదాతలు : వందన, వసంత, వసుధ, ఉమ | - 06.20 - 06.25 pm |
| శివలక్ష్మి | - పరిచయకర్త : సునీత; అవార్డు ప్రదాతలు : ఎన్.సరిత,జి.సునీత, జి.హేమంత్ | - 06.25 - 06.30 pm |
| సావేరి దుర్గాభవాని | - పరిచయకర్త : సుశీల నాగరాజ; అవార్డు ప్రదాత : జలంధర చంద్రమోహన్ | - 06.30 - 06.35 pm |
| ప్రొ.సమతా రోష్ని | - పరిచయకర్త : పి.సుజాత; అవార్డు ప్రదాతలు : ఏ.సుకేశిని, ఎన్.మధుమతి, శేఖర్, కవిత | - 06.35 - 06.40 pm |
| నండూరి సుందరీ నాగమణి | - పరిచయకర్త : సుజాత తిమ్మన; అవార్డు ప్రదాతలు : పి.సుజాత, ఎస్.సురేఖ | - 06.40 - 06.45 pm |
| శ్రేయ & బృందం - మెడ్లీ | | - 06.45 - 06.50 pm |
| డా.కొండపల్లి నీహారిణి | - పరిచయకర్త : ధూళిపాళ అరుణ; అవార్డు ప్రదాతలు : వినీల్‌రెడ్డి, వినీత | - 06.50 - 06.55 pm |
| జ్యోతిర్మయి | - పరిచయకర్త : సమ్మెట ఉమాదేవి; బైరి ఇందిర స్మారక అపురూప అవార్డు ప్రదాత : డా.అమృతలత | - 06.55 - 07.00 pm |
| అంజనీ యలమంచిలి | - పరిచయకర్త : రమా శాండిల్య; అవార్డు ప్రదాతలు : వి. ప్రభాదేవి, డా॥ మేఘనారావు, ఆర్.అభినందన్ | - 07.00 - 07.05 pm |
| గీత హజారే | - పరిచయకర్త : రమాదేవి కులకర్ణి; అవార్డు ప్రదాతలు : టి. వసంత, టి. కవిత | - 07.05 - 07.10 pm |
| ప్రేమమాలిని | - పరిచయకర్త : వి.ప్రభాదేవి; అవార్డు ప్రదాతలు : ధృవతేజ్, నయన్‌దీప్ | - 07.10 - 07.15 pm |
| దేవనపల్లి వీణావాణి | - పరిచయకర్త : ఎన్.విజయ; అవార్డు ప్రదాత : వి.అమృతారెడ్డి | - 07.15 - 07.20 pm |
| ధారిణి & బృందం మెడ్లీ | | - 07.20 - 07.25 pm |
| అవార్డు గ్రహీతల స్పందన | | |
| 'అమృతలత అవార్డ్స్' గ్రహీతలు | (1-2 = 2 మెంబర్స్ × 5 ని॥లు) | - 07.25 - 07.35 pm |
| 'అపురూప అవార్డ్స్' గ్రహీతలు | (1-6 = 6 మెంబర్స్ × 3 ని॥లు) | - 07.35 - 07.55 pm |
| గీత హజారే బృందం నాట్యం | | - 07.55 - 08.00 pm |
| 'అపురూప అవార్డ్స్' గ్రహీతలు | (7-12 = 6 మెంబర్స్ × 3 ని॥లు) | - 08.00 - 08.20 pm |
| వందన సమర్పణ: | ఏ.విజయభారతి | - 08.20 - 08.25 pm |
| సర్‌ప్రైజ్ గిఫ్ట్స్ | | - 08.25 - onwards |

వ్యాఖ్యానం : నెల్లుట్ల రమాదేవి | సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ : టి.వసంత


# బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ రాజీనామా

### –విధిలేని పరిస్థితిలో కీలక నిర్ణయం తీసుకున్నా

న్యూ ఢిల్లీ మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ రాజీనామా చేశారు. రాజీనామాను పార్టీ అధినేత కేసీఆర్‌కు పంపిం చారు. రాపోలు ఆనంద భాస్కర్‌తో పాటు మెదక్ జిల్లా సీనియర్ నేత మహమ్మద్ మొహినుద్దీన్, వరంగల్ జిల్లా నేత, రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు తీగల లక్ష్మణ్ గౌడ్‌లు బీఆర్ఎస్ పార్టీని వీడారు. ఈ సందర్భంగా రాపోలు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ.. విధిలేని పరిస్థితిలో కీలక నిర్ణయం తీసుకున్నానన్నారు. కేసీఆర్ ఏ నిర్ణయాలు తీసుకుంటారో అర్థం కాని పరిస్థితిలో తన లాంటి నేతలు ఉన్నారన్నారు. 2022లో కేసీఆర్ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్‌లో చేరానన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం

### – ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని ఆదరించండి


### – కాంగ్రెస్ నేత పరికపల్లి

ఖమ్మం, మే 4(నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం కొనిజర్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...నరేంద్ర మోడీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. జన్ ధన్ అకౌంట్ లు ఓపెన్ చేసి నల్లధనం వెనక్కి తీసుకొచ్చి అకౌంట్లల్లో వేస్తానన్న డబ్బులు వేయలేదని అన్నారు. ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కేసీఆర్ కు ఇటీవల

జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఖమ్మం పార్లమెంటు ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాసరావు అన్నారు.

# అనారోగ్యంతో మృతిచెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్

### – పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన పోలీసులు



ఖమ్మం, మే 4(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం అర్బన్ మండలం అగ్రహారం కాలనీలో నివాసం వుంటన్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ యం.జ్ఞానసుందర్ రావు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో శుక్రవారం రాత్రి మరణించారు. శనివారం మృతుని నివాసానికి చేరుకున్న తోటి సిబ్బంది, పోలీస్ అధికారులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

పోలీస్ అధికారులు ఆర్ఐ కామరాజు, తోటి సిబ్బంది, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు, మోహన్ రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. శాఖపరంగా అందవలసిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. శాఖపరంగా దహనసంస్కరణ ఖర్చులకు నిమిత్తం 20వేల రూపాయలు ఆర్థిక సహాయన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

# మే 21 నుంచి న్యూఢిల్లీలో వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుపతి, మే 4:న్యూఢిల్లీలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో మే 21 నుంచి 29వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని టీటీడీ అధికారులు వివరించారు. మే 20న సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు ముందు మే 14న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మే 21న ధ్వజారోహణంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని వెల్లడించారు .

బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, రాత్రి 7.30 నుంచి 8.30 గంటల వరకు వాహన సేవలు జరుగనున్నాయని వివరించారు. 21వ తేదీ ఉదయం ధ్వజారోహణం , రాత్రి పెద్దశేష వాహనం, 22న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనంపై స్వామివారు విహరిస్తారని పేర్కొన్నారు. 23 న ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనం, 24న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం, 25న ఉదయం మోహినీ అవతారం, సాయంత్రం కల్యాణోత్సవం, రాత్రి గరుడ వాహనంపై స్వామివారు ఊరేగుతారని తెలిపారు.

26న ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజవాహనం, 27న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 28న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వ వాహనం, 29న ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజారోహణంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

# రెడ్డి, వైశ్య కార్పొరేషన్లు ప్రకటించి ఈడబ్ల్యూఎస్ తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్



## –కాంగ్రెస్ మేనిఫెస్టో తో అగ్రవర్ణ పేదల బతుకులు ఆగం

## –రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి

కరీంనగర్, మే 3 (నేటినిజం ప్రతినిధి) ఇప్పటివరకు ఎలాంటి రిజర్వేషన్స్ సౌకర్యం లేకుండా రిజర్వేషన్లకు దూరంగా ఉన్న ఆర్థికంగా బలహీనంగా ఉన్న అగ్రవర్ణ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ డబ్ల్యూ ఎస్ 10% రిజర్వేషన్లలో రిజర్వేషన్ పరిధిలో ఉన్న ఇతర కులాలకు కూడా ఈడబ్ల్యూఎస్ కోటాలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో అవకాశం కల్పించడం అంటే అగ్రవర్ణ పేదల బతుకులు ఆగం చేయడమే అని రెడ్డి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందీప్ తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు లేక ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు ప్రభుత్వ అవకాశాలు దక్కడం లేదని దశాబ్ద కాలంగా చేసిన పోరాట ఫలితంగా 2019 ఫిబ్రవరిలో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన ఆ అగ్రవర్ణ పేదల కోసం 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను రాజ్యాంగ సవరణ ద్వారా అమల్లోకి తీసుకువచ్చింది. దీంతో అప్పటి వరకు అందకుండా ఉన్న చాలామంది ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో అవకాశాలు కలుగుతున్నాయి. ప్రస్తుతం పార్లమెంటులు ఎన్నికల సందర్భంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లలో కూడా ఇతర కులాలకు, ఇతర మతాలకు అవకాశం కల్పిస్తామని ప్రకటించడం అంటే అగ్రవర్ణ పేదల కడుపు కొట్టి,బతుకులు ఆగం చేయడమేనని సంది తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత రెడ్డి, వైశ్య, కమ్మ కార్పొరేషన్ లు ప్రకటన చేయడంతో పేదలు వర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీకి మద్దతు ఉండాలని నిర్ణయించుకుంటే, కాంగ్రెస్ పార్టీ నెత్తి మీద చేయి పెట్టి నోట్లో కాకరకాయ పెట్టినట్టుగా ఆ సంతోషం మూడు నాళ్ల ముచ్చటగా మారింది. అగ్రవర్ణ పేదల కోసం ప్రకటించిన కార్పొరేషన్లు ప్రకటనలకే మాత్రమే పరిమితమై, అమలవుతున్న ఈడబ్ల్యూఎస్ కోటకు తూట్లు పడేవిధంగా మేనిఫెస్టో పెట్టడం అనేది దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణ కులంలో పుట్టి పేదలుగా బతుకుతున్న వారు ఈ దేశంలో ఉండడానికి అవకాశాలు లేవా వారికి ఈ దేశంలో బతికే హక్కు లేదా ప్రభుత్వ పథకాలు పొందే హక్కు రాజ్యాంగం లో లేదా అని ఆయన ప్రశ్నించారు. అగ్రవర్ణ పేదల పొట్ట కొట్టే విధంగా ఉన్న మేనిఫెస్టోను వెంటనే సవరించాలని లేకపోతే దీని ఫలితం పార్లమెంటు ఎన్నికల్లో చూడాల్సి ఉంటుందన్నారు. అగ్రవర్ణ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న 10% వి డబ్ల్యూ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి తూట్లు పొడిచే విధానాలు తీసుకోవద్దని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టి అగ్రవర్ణ పేదలకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి కోరారు.

# మాది చేతల ప్రభుత్వం.. మాటల ప్రభుత్వం కాదు..

## –కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచారం

## – కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్

రాజన్న సిరిసిల్ల, మే 4(నేటినిజం ప్రతినిధి): మాది చేతల ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని వేములవాడ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ ను ఎంపీగా గెలిపిస్తే ఐదేళ్లు సేవకుడిగా పని చేస్తారని అన్నారు. వేములవాడ పట్టణంలోని పాలు వార్డులలో పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కి మద్దతు గా ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ ని 10 లక్షల వరకు పెంపుగాని, ఉచిత విద్యుత్ బిల్లులు కానీ, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేసిందన్నారు. అదేవిధంగా పార్లమెంటు ఎన్నికల తర్వాత పేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి ఆరు లక్షల రూపాయలు అందిస్తామని, మహాలక్ష్మి ద్వారా ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామని, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలో భాగంగా లక్ష రూపాయల



ఆర్థిక సాయం చేస్తామని, రూ.4వేల పెన్షన్, రైతు రుణమాఫీ చేస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ ని ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూరగాయల కొమురయ్య, పుల్కం రాజు లహరి, కూరగాయల శ్రీశైలం అన్నారం శ్రీనివాస్ కొలకాని రాజు ,చందు, ముంజ ఉమేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేవలం కుటుంబ సభ్యుల బాగు కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ

## – మాజీ గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్

సంగారెడ్డి, మే 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కేవలం కుటుంబ సభ్యుల బాగు కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని.. దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకునేది బీజేపీ మాత్రమే అని మాజీ గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ అన్నారు. శనివారం సంగారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు తమిళ సై హాజరై ప్రసంగించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశానికి చేసింది ఏమీ లేదన్నారు.అస్సలు ఆయనకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. 70 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అభివృద్ధి కేవలం మోదీతోనే సాధ్యమని.. అందుకే దేశ ప్రజలు మోదీని కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే అని... బీఆర్ఎస్‌తో అస్సలు కాదన్నారు. ఏ పార్టీకి ఓటు వేసిన గెలిచేది మాత్రం మోదీనే అని తమిళ సై ధీమా వ్యక్తం చేశారు.గవర్నర్ పదవిపై మాట్లాడుతూ..."చాలా మంది మీరు గవర్నర్ పదవికి ఎందుకు వదిలేశారు అడిగిన వారికి ఒక్కటే చెపుతున్న ప్రజలతో ఉండటానికి ప్రజల కోసం పని



చేయడానికి, ప్రత్యక్షంగా ప్రజలతో ఉండాలని అంతేకాక తెలంగాణ ప్రజలు అందరి నన్ను సోదరిగా స్వీకరించారు. ఆ ప్రేమ కోసం గవర్నర్ పదవిని కూడా వదిలేశా" అని తమిళ సై సౌందర్ రాజన్ వివరించారు.

# కాంగ్రెస్‌కు ఓటేయవద్దు : మంద కృష్ణ మాదిగ



హైదరాబాద్, మే 4:మాదిగలు, బీసీలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఏనాడు లేనివిధంగా కాంగ్రెస్ మాదిగలను అవమానించిందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఒక్క మాదిగ సామాజిక వర్గానికి సీటు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత మోత్కుపల్లి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మందా మాట్లాడుతూ.. తమ ఇందిరా పార్క్ దీక్షను పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి గాంధీ భవన్‌లో దళితుల ఆధ్వర్యంలో ధర్నా ఏర్పాటు చేశారని ఆరోపించారు. దేశంలో రాజ్యాంగానికి ఎలాంటి ప్రమాదం లేదన్నారు. మాదిగల ఓట్లతో కాంగ్రెస్ పార్టీకి మాత్రం ప్రమాదం ఉందన్నారు. మోదీతో ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ మూడోసారి ప్రధాని అయితే రాజ్యాంగానికి ఎలాంటి ప్రమాదం లేదని కాంగ్రెస్‌కు మాత్రం ప్రమాదం ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తనను చంపినట్లేనని.. ముఖ్యమంత్రికి మన బలమేంటో చూపిద్దామని కాంగ్రెస్ పార్టీ నేత మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. 'నా అక్కాచెల్లెల్లందరికీ చెబుతున్నా.. రేవంత్ రెడ్డికి ఓటేస్తే నన్ను మీరు చంపినట్లే. రేవంత్ రెడ్డికి ఓటేస్తే మీరు మోత్కుపల్లి నర్సింహులును చంపినట్లే. మీ కోసం నా జీవితం ఇస్తా. మీ కోసం నా ప్రాణం ఇస్తా. ఈ జాతి గౌరవం నిలబడాలి. మన బలమేంటో తెలియాలి. మాదిగ బలమేంటో మీకు చూపిస్తాం రేవంత్ రెడ్డీ' అన్నారు.

తెలంగాణలో మూడు ఎస్సీ రిజర్వ్ స్థానాల్లో ఒక్క సీటు కూడా ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి మాదిగల బలాన్ని చూపించాలని అన్నారు. మాదిగల బలం కాంగ్రెస్ పార్టీకి తెలిసేలా చేస్తామన్నారు. తమకు గౌరవం ఇవ్వకపోతే కాంగ్రెస్‌ను పాతిపెడతామన్నారు. పుట్నాలు పంచితే ప్రజలు ఓటేశారనుకున్నావా? పుట్నాలకు ఆశపడే వాళ్లం కాదు.. ఆత్మగౌరవం.. మా జాతి గౌరవం మాకు ముఖ్యమన్నారు. మాకు గౌరవం ఇస్తే సహకరిస్తామని? గౌరవించకుంటే ఊరుకునేది లేదన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.